సామాజిక, రాజకీయ పక్షపత్రిక

25 డిసెంబర్ 2017
పేజీలు : 36
వెల : 10/-

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల



# గుజరాత్, హిమాచల్‌లో కమల బావుటా

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:28 | సంచిక:03 | 25 డిసెంబర్ 2017


ఈ సంచికలో...


- భాషపేరిట రాజకీయ ప్రయోజనం సిద్ధించదు! ... 03
- అంబేద్కర్ స్ఫూర్తితో మోదీ పాలన ... 04
- ఉద్యోగాలు భర్తీ అయ్యేవరకు పోరాడాలి! ... 05
- మజ్లీస్ కోసం ప్రజల ప్రయోజనాలు తాకట్టు పెడతారా..?...06
- ఉత్సాహంగా డా॥ లక్ష్మణ్ జిల్లాల పర్యటన ... 07
- బిజెపితోనే అభివృద్ధి సాధ్యం ... 08
- ఉద్యోగాలడిగితే కేసులు పెడ్తున్నారు! ... 09
- అన్నదాతపై టీఆర్ఎస్ కక్షసాధిస్తోంది! ... 10
- ప్రభుత్వానికి బాచుపల్లి తెలుగు విశ్వవిద్యాలయం కనిపించడం లేదా..!? ... 11
- గుజరాత్, హిమాచల్‌లో కమల బావుట ... 14
- ఎన్నికలు చెబుతున్న పాఠాలు ... 15
- బిజెపి విజయోత్సవాలు ... 18
- కలిసి జీవించడంతోనే జాతి ఉద్ధవించదు! ... 20
- విశిష్ట పార్లమెంటేరియన్ ... 21
- మదన్‌మోహన్ మాలవీయ: మహోన్నత విద్యావేత్త ... 22
- కేరళ, త్రిపురల్లో కమ్యూనిస్టుల రక్తక్రీడ ... 23
- ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యత ... 24
- మనం కలిసి ఉండగలమా? ... 26
- స్పీకర్ల వ్యవస్థ గౌరవాన్ని కాపాడాలి ... 27
- మోదీ తిరుగులేని నేత ... 28
- కేటీఆర్‌కు ఎన్జీటీ షాక్! ... 29
- హైదరాబాద్‌ను వెంటాడుతున్న డ్రగ్స్ కళంకం! ... 30
- ఇంటెన్సివ్ రివిజన్ అంటే ఓటర్ల తొలగింపా..? ... 31
- ముమ్మారు తలాక్‌కు మంగళం ... 33



మీ వార్తలు, సంబంధిత ఫోటోలు (ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా) మెయిల్‌ద్వారా కూడా జనసందేశ్‌కు క్షణాల్లో పంపించవచ్చు. మీరు పంపవలసిన చిరునామా (ఈ-మెయిల్): janasandesh@yahoo.co.in

janasandeshmag@gmail.com

Phone No :040 24650866



Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU**
on behalf of Bharateeya Janata Party and
Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan,
Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.


## సంపాదకీయం

# భాషపేరిట రాజకీయ ప్రయోజనం సిద్ధించదు!

అట్టహాసంగా, అదిరిపాటుగా భాగ్యనగరిలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలతో టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఒనగూడిన కీర్తి ప్రతిష్ఠలు రాజకీయ ప్రయోజనాలుగా రూపాంతరం చెందగల అవకాశాలు కనిపించడం లేదు. స్వతంత్ర భారతావనిలో తెలుగు భాష చరిత్రను స్థూలంగా సింహావలోకనం చేసుకుంటే రాజకీయ నేతల వల్ల భాషకు ఒనగూడిన ప్రయోజనం కన్నా భాష పేరిట రాజకీయ నేతలు పొందిన ప్రయోజనమే అధికం అని తేటతెల్లం అవుతుంది. అందువల్ల తెలుగు భాషకు సేవ చేస్తున్నట్లు నటించి లబ్ధి పొందడం రాజకీయ నేతలకు పరిపాటే అంటున్న భాషాప్రియుల ఆవేదనా అర్థం చేసుకోదగినదే. కానీ గత అనుభవాలే పునరావృతం అవుతాయో, భిన్నమైన ఫలితాలు ప్రాప్తిస్తాయో కాలమే నిరూపించాలి.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి విడివడి ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రం సాధించుకోడానికి భాషే సాధనం అయింది. నిరంకుశ నిజాం పాలన నుండి విముక్తి కోసం సాగిన పోరాటంలో ఉద్యమకారుల వేదికగా ఆంధ్ర మహాసభ ఏర్పాటులో కూడా భాషే ఉపకరణం. నిజాం పాలన నుండి విముక్తి పొంది నూతనంగా ఏర్పడిన హైదరాబాద్ రాష్ట్రం, తమిళనాడు నుండి విడివడి నూతనంగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రం కలిసి ఆంధ్రప్రదేశ్ పేరిట దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రం అవతరించడానికి కూడా భాషే హేతువైంది.

దశాబ్దాల కాంగ్రెస్ పాలనకు తెరదించి తెదేపాకు అధికారం కట్టబెట్టడానికి తోడ్పడిన ఆత్మగౌరవ నినాదానికి మూలమూ తెలుగు భాషే. టీఆర్ఎస్ పాలనతో తెలుగు భాషకు దక్కిన అందలం అనతి కాలంలోనే జారిపోయింది. వెన్నుపోట్ల రాజకీయాలు, ఐటీ వ్యామోహంతో ప్రబలిన ఆంగ్ల భాషాభిమానం తెలుగు భాషీయుల ఆశలను నీరుగార్చాయి.

ప్రపంచ తెలుగు మహాసభలను తెలంగాణ రాజధాని హైద్రాబాద్ నగరంలో అట్టహాసంగా నిర్వహించడం, ఆ సందర్భంగా తెలుగు భాషోన్నతికి పలు చర్యలు చేపట్టనున్నట్లు టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించడం భాషా ప్రియులకు ఆనందం కలిగిస్తోంది. కానీ గత అనుభవాల దృష్ట్యా టీఆర్ఎస్ ప్రభుత్వ నేతల చిత్తశుద్ధిని శంకించడం నిర్హేతుకం కాదు. విద్యారంగంలో మార్పులు చేపట్టడానికి ప్రభుత్వానికి పలు అవరోధాలు ఉండవచ్చు. కానీ, గత మూడేళ్ళుగా పాలనా వ్యవహారాలను తెలుగులో నిర్వహించక మిన్నకున్న కారణాలను టీఆర్ఎస్ ప్రభుత్వం వివరించగలదా! తెలుగు భాషోద్యమకారుల, గత ప్రభుత్వాల ఉమ్మడి కృషితో తెలుగు భాషకు లభించిన ప్రాచీన హోదా ఆసరాతో తెలుగు భాషోన్నతికి గత మూడేళ్ళుగా టీఆర్ఎస్ ప్రభుత్వం సాగించిన ఘనకార్యాలేమిటో వివరించగలదా!

గడచిన మూడేళ్ళుగా వివిధ రంగాల్లో విఫలమైన టీఆర్ఎస్ పాలన పట్ల తెలంగాణ ప్రజల్లో గూడుకట్టుకొంటున్న అసంతృప్తిని విపక్షాలు ప్రోది చేయకముందే ఏదో ఒక జిమ్మిక్కుతో ప్రజల దృష్టి మరల్చడానికి ముఖ్యమంత్రి పన్నిన పన్నాగమే ఈ ప్రపంచ తెలుగు మహాసభల సంబురాలు అని సందేహిస్తున్న భాషా ప్రియుల అనుమానం నిరాధారమని చెప్పలేం.

వచ్చిండన్నా, వచ్చాడన్నా వరాల తెలుగు ఒకటే నన్నా! అన్న సినారె పాటను స్మరించుకోనిదే తెలుగు భాషాప్రియత్వానికి నిండుదనం రాదనన్నది కాదనలేని సత్యం. అలాగే తెలుగు భాషను తీర్చిదిద్దిన కవిత్రయం నన్నయ, తిక్కన, ఎర్రన్నలకు ప్రపంచ తెలుగు మహాసభల వేదికల మీద, తోరణ ద్వారాలు వంటి చోట్ల చోటు కల్పించక పోవడం లోటే అనీ చెప్పక తప్పదు. స్వయంగా తెలుగు భాషా పండితుడైన ముఖ్యమంత్రికి ఈ మాత్రం తెలీదనుకోలేం.

తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్రోళ్ళను విలన్లుగా చిత్రించి భావోద్వేగాల పురెక్కించిన నేత ఇప్పుడు కవిత్రయం పేరెత్తితే రాజకీయంగా తమకు అనుకూలించే సెంటిమెంటు చల్లారి పోవచ్చని శంకించారా! ఫిజి, మలేసియా, సింగపూర్, శ్రీలంక తదితర దేశాల తెలుగు వారందరికీ ఆహ్వానాలు పంపి, పొరుగింటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యులకు ఆహ్వానాలు పంపకపోవడంలో ఆంతర్యం కూడా అదేనా!

కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి మాత్రమే నేటి మహాసభలను జరిపి ఉంటే, రేపు తెలుగు భాషకు, తెలంగాణ ప్రజలకు ఒరిగేదేమీ ఉండదు. వాస్తవికంగా భాషకు, ప్రజలకు ఏమీ ప్రయోజనం లేనప్పుడు భాష పేరిట టీఆర్ఎస్‌కూ రాజకీయ ప్రయోజనం సిద్ధించదు!

సంస్మరణ

# అంబేద్కర్ స్ఫూర్తితో మోదీ పాలన



భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. డిసెంబర్ 6న డా॥ బి.ఆర్.అంబేద్కర్ మహాపరినిర్వాణ్ దివస్ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బిజెపి మెడికల్ సెల్ ఆధ్వర్యంలో భీమ్‌రావుబాడలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డా॥ లక్ష్మణ్ ప్రారంభించారు. అనంతరం ప్రసంగిస్తూ... కాంగ్రెస్ పాలనలో బాబాసాహెబ్ అంబేద్కర్ అనేక అవమానాలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఎన్నికల్లో అంబేద్కర్ ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు.

70 ఏళ్ల స్వాతంత్ర్యంలో అట్టడుగు వర్గాలు అభివృద్ధికి నోచుకోలేదని, మోదీ పాలనలో సామాన్యుడు సైతం సామాజిక, ఆర్థిక, రాజకీయ ఫలాలను చవిచూస్తున్నారని అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ఆత్మగౌరవాలయాలు నిర్మించామని, ఇప్పుడు తల్లులు, ఆడపడుచులు, అక్కాచెల్లెళ్లు ఎంతో ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని ఈ సందర్భంగా డా॥ లక్ష్మణ్ అన్నారు.

కాంగ్రెస్ నిర్వాకంతో దేశంలోని 18 వేల గ్రామాలు విద్యుత్ సౌకర్యానికి నోచుకోలేదని, ఇప్పుడు బిజెపి పాలనలో 15 వేల గ్రామాల్లో విద్యుత్ కాంతులతో జిగేల్‌మంటున్నాయని లక్ష్మణ్ తెలిపారు. నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో ఈ మూడేళ్లలో దేశం ఎంతో ముందడుగు వేసిందని అన్నారు.

రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్. అంబేద్కర్‌కు నరేంద్ర మోదీ ప్రభుత్వం అత్యున్నతమైన గౌరవాన్ని కల్పిస్తుందని, ఆయన స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం విస్తృతమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని డా॥ లక్ష్మణ్ తెలిపారు. ముఖ్యంగా అంబేద్కర్‌తో అనుబంధం ఉన్న ఐదు స్థలాలను గుర్తించి, పంచతీర్థాలుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. దిల్లీలోని జన్‌పథ్‌లో రూ.185 కోట్లతో అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌ను, లండన్‌లో ఆయన నివసించిన భవనాన్ని జ్ఞాపకార్థంగా, నాగపూర్‌లో ఆయన బౌద్ధం స్వీకరించిన దీక్షాభూమిని రూ.95 కోట్ల వ్యయంతో 'అంబేద్కర్ నేషనల్ మెమోరియల్'గా, ముంబైలో ఆయన నివసించిన గృహాన్ని 'చైత్య భూమి'గా, మధ్యప్రదేశ్‌లోని 'మౌ'ను జన్మభూమిగా చేపట్టిందని డా॥ లక్ష్మణ్ వివరించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీమంత్రి, ఎం.పి. బండారు దత్తాత్రేయ, శాసనసభ్యుడు చింతల రామచంద్రా రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి డా॥ ఎన్.గౌతమ్ రావు, ఎస్సీ మోర్చా నగర అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**-జనసందేశ్ ప్రతినిధి**





డా॥ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 6న స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న జీహెచ్ఎమ్సీ ఎర్రగడ్డ డివిజన్ బిజెపి నేతలు




# ఉద్యోగాలు భర్తీ అయ్యేవరకు పోరాడాలి!

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వాగ్దానం ఇచ్చిన అన్ని ఉద్యోగాలను భర్తీ చేసేవరకు బీజేవైఎం ఉద్యమించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఇందుకు మండల స్థాయి నుంచి పోరాడాలని సూచించారు. బీజేవైఎం తెలంగాణ అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12న హైదరాబాద్ కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యశాలలో డా॥ లక్ష్మణ్ పాల్గొని బీజేవైఎం శ్రేణులకు మార్గ నిర్దేశనం చేశారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ప్రసంగిస్తూ.. భారతదేశాన్ని యువ దేశంగా అభివర్ణించారు. దేశంలో 35 ఏళ్లలోపు ఉన్న యువకుల జనాభా దాదాపు 65 శాతం వరకు ఉంటుందని అన్నారు. ఈ యువశక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరుస్తుందని, బిజెపిని ఆదర్శంగా తీసుకుంటుందని తెలిపారు. బిజెపితోనే, మోదీ నాయకత్వంలోనే తమ ఆశయాలు నెరవేరుతాయని, భారతదేశం అభివృద్ధి సాధిస్తుందని యువత నమ్ముతుం దన్నారు.

తెలంగాణలో టీఆర్ఎస్ ఓటుబ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. కుటుంబ పాలనతో సొంత అభివృద్ధి మీదే దృష్టి పెడుతుందన్నారు. తెలంగాణ యువకుల కష్టాలను, త్యాగాలను సీఎం కేసీఆర్ విస్మరించారని మండిపడ్డారు. టీఆర్ఎస్ దురాగతాలపై యువత గర్జించాలన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన, జవాబుదారీతనం బిజెపితోనే వస్తుందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

బిజెపికి యువ మోర్చా వెన్నుముక లాంటిదని వ్యాఖ్యానించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన యువ నాయకులని చూసి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ బిజెపి భవిష్యత్తు నాయకత్వం అక్కడే కనిపిస్తుందని పేర్కొన్నారు. బీజేవైఎం నాయకులకు, కార్యకర్తలకు క్రమశిక్షణతో పాటు విలువలు, జాతీయత భావం మెండుగా ఉన్నాయని కితాబునిచ్చారు.

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు మాట్లాడుతూ.. టీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకేగూటి పక్షులని విమర్శించారు. వారి భావజాలం అవినీతి ఒక్కటే అని స్పష్టం చేశారు. 1948 నుంచి తెలంగాణ ప్రజలు నిజాం పరిపాలన తర్వాత ఒకే రకం నాయకులను చూసి విసిగిపోయారని తెలిపారు. తెలంగాణా ప్రజలు సుపరిపాలన కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఏ విద్యార్థులు తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్‌కు మద్దతుగా ఉన్నారో వాళ్లే ఇప్పుడు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డ అయిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కానీ, కాకతీయ విశ్వవిద్యాలయంలో కానీ కేసీఆర్ కాలు పెట్టే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్, టీఆర్ఎస్ ఓటుబ్యాంకు రాజకీయాలు, ఫ్యూడలిజంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశంలోని బలమైన యువ మోర్చాలో తెలంగాణ బీజేవైఎం ముందుంటుందని ప్రశంసించారు. బీజేవైఎం నాయకులు ఉద్యమాల్లో పోలీసుల లాఠీదెబ్బలకు ఎదురు నిలబడ్డారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక చర్యలను నిరసిస్తూ నిరంతరం ధర్నాలు నిర్వహిస్తున్నారని కితాబునిచ్చారు. యువ నాయకత్వం కష్టపడి పని చేసి రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యశాలకు అధ్యక్షత వహించిన బీజేవైఎం తెలంగాణ అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్ మాట్లాడుతూ... నిరుద్యోగుల సమస్య మీద బీజేవైఎం నిర్వహించిన సమరభేరి టీఆర్ఎస్ ప్రభుత్వానికి వణుకు పుట్టించిందని అన్నారు. ఫీజు రీయింబర్సుమెంట్ కోసం చేసిన పోరాటం కానీ, 12 శాతం రాజ్యాంగవిరుద్ధ మత రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చేసిన పోరాటం కానీ బీజేవైఎం క్రియాశీల పాత్ర పోషించిందని ఉద్ఘాటించారు. త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి అన్ని ఉద్యోగాలను భర్తీ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేరలేదని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు సార్లు డీఎస్సీ వేసి టీచర్ పోస్టులు నింపుతుంటే కేసీఆర్ మాత్రం ప్రకటనలకే పరిమితం కావడం సిగ్గుచేటన్నారు. బీజేవైఎం తెలంగాణ టీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినూత్నంగా ఆందోళనలు చేపడుతుందని తెలిపారు. 25 మంది సభ్యులతో మండల కమిటీలు ఏర్పాటు చేసి సంస్థాగతంగా పటిష్ట నిర్మాణం చేయాలని బీజేవైఎం మండలా ధ్యక్షులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ మనోహర్ రెడ్డి, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాసులు, బీజేవైఎం జాతీయ కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి, బీజేవైఎం స్పోర్ట్స్‌సెల్ జాతీయ కన్వీనర్ తుటుపల్లి రవికుమార్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ నాయుడు, శ్రీకాంత్ రెడ్డితో పాటు యువమోర్చా రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

# మజ్లిస్ కోసం ప్రజల ప్రయోజనాలు తాకట్టు పెడతారా..?

టీఆర్ఎస్ ప్రభుత్వం మజ్లిస్‌తో కుమ్ముక్కై, పాతబస్తీకి రావాల్సిన మెట్రో రైల్ ప్రాజెక్టును గత మూడున్నరేళ్లుగా జాప్యం చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ విమర్శించారు టీఆర్ఎస్ పూటకొక మాట మాట్లాడుతూ కాలయాపన చేయడాన్ని పాతబస్తీ ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. గతంలో మెట్రో రైల్ గురించి అసెంబ్లీలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని, ఈ డిజైన్ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తుందన్న కేసీఆర్ ఇప్పుడు మాట మార్చారని దుయ్యబట్టారు. డిసెంబర్ 14న పాతబస్తీలో మెట్రో రైల్ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ లాల్‌దర్వాజ వద్ద బిజెపి చేపట్టిన ధర్నాలో డా॥ లక్ష్మన్ పాల్గొన్నారు.

ఈ ధర్నాలో ప్రసంగిస్తూ.. సుల్తాన్ బజార్, అసెంబ్లీ దగ్గర పురాతన కట్టడాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రజల ఆస్తులకూ నష్టం వాటిల్లుతుందంటూ అసెంబ్లీ సాక్షిగా డిజైను మార్చాలని డిమాండ్ చేసిన కేసీఆర్ ఈ ప్రాజెక్టు ఆలస్యానికి, వ్యయం పెరగడానికి కారణ మయ్యారని మండిపడ్డారు. ఒక ఆలోచన విధానం లేకపోవడంతో మూడు సంవత్సరాలలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు విపరీతంగా ఆలస్యమవుతుందని, ఇంకా పూర్తి కావాల్సిన పనులు చాలా ఉన్నాయని విమర్శించారు.

మెట్రో రైల్ నిర్మాణంపై నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను ప్రజల ముందు పెట్టాలని గత అసెంబ్లీ సమావేశాలలో బిజెపి డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా లక్ష్మన్ గుర్తు చేశారు. నిపుణుల కమిటీ నివేదిక తెప్పించామని, డిజైన్ మార్చాల్సిన అవసరం లేదని, యథావిధిగా కొనసాగిస్తామని చెప్పిన ప్రభుత్వం తరువాత పాతనగరంలో అలైన్మెంట్ మార్చే ఆలోచన ఎందుకు చేసిందో అందరికీ తెలుసని అన్నారు. ప్రభుత్వం కేవలం మజ్లీస్‌తో చర్చించి అలైన్మెంట్‌లో మార్పులు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హైదరాబాద్ ఎమ్మెల్యేలందరినీ సంప్రదించకుండా కేవలం మజ్లీస్ ఎమ్మెల్యేలతో మాత్రమే చర్చించడాన్ని తప్పుబట్టారు. పాతబస్తీ రూపురేఖలు మారిపోతున్నాయని మజ్లీస్ ఎమ్మెల్యేల వాదన సాకుగా చూపి ఐదున్నర కిలోమీటర్ల అలైన్మెంట్




మార్చడానికి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ట్రాఫిక్ సమస్యతో తమ వ్యాపారాలు సరిగా సాగడం లేదని వాపోతున్న చిరు వ్యాపారులు మెట్రో రైల్ ప్రాజెక్టుకై ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని, వారి ప్రయోజనాలను ఫణంగా పెట్టి కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు మజ్లీస్ ఎమ్మెల్యేలకు లొంగిపోతోందని లక్ష్మన్ ప్రశ్నించారు. మునిసిపల్ ఎన్నికల సమయంలో మజ్లీస్ ప్రాపకం కోసం పాకులాడుతూ కేసీఆర్ ఈ ప్రాజెక్టును తాత్సారం చేశారని తూర్పారబట్టారు. జూబ్లీ బస్సు స్టేషన్ – ఎంజీబీఎస్ – ఫలక్‌నుమా అలైన్మెంట్ పనులు వెంటనే మొదలు పెట్టాలని డా॥ లక్ష్మన్ డిమాండ్ చేశారు.

ఎంఐఎం, టీఆర్ఎస్ అలయ్ బలయ్‌కి పాతనగరం ప్రజలు బలి కావాలా అని ఆవేదన వ్యక్తం చేశారు. "మజ్లిస్ స్నేహం కోసం మానవత్వాన్ని మరచిపోవద్దు. రాబోయే ఎన్నికల్లో మీరు కలసి పోటీ చేస్తారో, వారితో కలసిపోతారో మీ ఇష్టం, కానీ ప్రజల ప్రయోజనాలను మాత్రం తాకట్టు పెట్టొద్దు," అని ఘాటుగా విమర్శించారు.

"పాతనగరం వ్యాపారుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి, ఎంఐఎం తమకు తోచిన విధంగా మెట్రో లైన్ రూటు మారుస్తోంది. ఇమ్లిబన్ నుండి దారుల్‌షఫా, మూసినది, బహదురుపల్లి జంక్షన్, కాలాపత్తర్, షాలీబండ మీదుగా ఫలక్‌నుమా చేరేవిధంగా నిపుణుల మాదిరిగా సలహాలిస్తోంది. దీంతో 5.5 కిలోమీటర్లు ఉండాల్సిన లైన్ 8.5 కిలోమిటర్లకు చేరుకుంటుంది," అని దుయ్యబట్టారు. "ఎంఐఎం చెప్పినట్టు నిర్మిస్తే 3 కిలోమీటర్ల అదనపు దూరం పెరిగి రూ.600 కోట్లు, ప్రజల ఆస్తులకు మరో రూ.1000 కోట్లు వెరసి మొత్తం రూ.1600 కోట్ల భారం ప్రజలపై పడుతుంది," అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

అటు మెట్రో కాంట్రాక్టు సంస్థ ఎల్&టీ కూడా ఈ మార్పునకు ససేమీరా అందని తెలిపారు. మజ్లీస్ ఎమ్మెల్యేలు తమ ఆస్తులను కాపాడుకునేందుకు ప్రాజెక్టును ఆపేలా కేసీఆర్‌పై ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో వారితో కలిసి పోటీ చేసే ఆలోచనలో ఉన్న సీఎం కేసీఆర్ వారికి లొంగి, పాతనగరం ప్రయోజనాలను ఫణంగా పెడితే బిజెపి చూస్తూ ఊరుకోదని డా॥ లక్ష్మన్ హెచ్చరించారు. ప్రభుత్వం ఈ పాత పట్టణం కారిడార్‌ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇందుకు ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి వెనుకాడబోమని తేల్చి చెప్పారు.

కారు గుర్తు ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, దాని స్టీరింగ్, బ్రేకులు నా అధీనంలో ఉన్నాయని మజ్లీస్ నేత అసదుద్దీన్ ఓవైసీ మాటలను ఖండించలేని కేసీఆర్ ప్రభుత్వం ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఎంత దిగజారుతుందో స్పష్టమవుతుందని ఎద్దేవా చేశారు. గత నాలుగు దశాబ్దాలుగా పాతనగరానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మజ్లీస్ వ్యవహారం ప్రజలకు అర్థమైందని తెలిపారు. రోడ్ల సమస్య, నీటి సమస్య గాలికి వదిలి తమ ప్రాబల్యం పెంచుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి, బిజెపి శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట రమణి, మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్, నగర ప్రధాన కార్యదర్శులు అట్లూరి రామకృష్ణ, గౌతం రావు, బిజెపి నాయకులు జి.సుభాష్‌చందర్ జీ, పాశం సురేందర్, మీడియా కమిటీ కన్వీనర్ వి.సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

–జనసందేశ్ ప్రతినిధి



ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. – దీన్‌దయాళ్జీ

వర్తమానం

# ఉత్సాహంగా డా॥ లక్ష్మన్ జిల్లాల పర్యటన

2019లో బిజెపిని అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా పార్టీని సంస్థాగతంగా పటిష్టపరుస్తూ, ప్రజల్లో చైతన్యం తీసుకొస్తూ, కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ డిసెంబర్ 7 నుంచి 10 వరకు నాలుగు రోజుల పాటు సాగిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ జిల్లాల పర్యటనకు విశేష స్పందన వచ్చింది. ఈ పర్యటనలో భాగంగా సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. డిసెంబర్ 7న సూర్యాపేటలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ టీఆర్ఎస్‌కు సరైన ప్రత్యామ్నాయం బిజెపియేనని, 2019లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఖమ్మంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను ప్రారంభించారు. రైతులకు భరోసానిస్తూ వారిలో మనోధైర్యం నింపేవిధంగా కిసాన్ మోర్చా పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఖమ్మం 49వ డివిజన్‌లోని శక్తి కేంద్ర ఇంచార్జుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై వారికి మార్గదర్శనం చేశారు. తర్వాత బిజెపి ఖమ్మం జిల్లా పదాధికారులతో సమావేశమై పార్టీ స్థితిగతులపై చర్చించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ఖమ్మంలో న్యాయవాదుల సమావేశంలో పాల్గొని తెలంగాణ ఉద్యమంలో వారి పాత్రను కొనియాడారు. రాష్ట్రానికి త్వరలో హైకోర్టు ఏర్పాటుపై కేంద్రంతో చర్చిస్తానని, జూనియర్ న్యాయవాదులకు సమస్యగా మారిన సెక్షన్ 41 విషయంలో సభలో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఆ రాత్రి ఖమ్మంలో బస చేశారు.





డిసెంబర్ 8న రెండో రోజు పర్యటనకు బయలు దేరిన లక్ష్మన్‌కు రఘునాథపాలెంలో పాఠశాల విద్యార్థులు దారి పొడవునా ఘనస్వాగతం పలికారు. రఘునాథపాలెంలో బీఎస్పీ రాష్ట్ర నాయకుడు గాజుల శ్రీనివాస్ తన 500 మంది అనుచరులతో లక్ష్మన్ సమక్షంలో పార్టీలో చేరారు. రఘునాథపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలతో సమావేశమై వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఇల్లందు చేరుకున్న లక్ష్మన్‌కు వేలసంఖ్యలో కార్యకర్తలు స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. ఇల్లందు సుభాష్‌నగర్‌లో పట్టణ బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇల్లందు నుండి కొత్తగూడెం వరకు కార్యకర్తలతో చేపట్టిన భారీ బైక్‌ర్యాలీలో పాల్గొని స్వయంగా బైక్ నడిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్రాభివృద్ది కోసం చేపట్టిన 'నవనిర్మాణ సమ్మేళనం'లో పాల్గొని ప్రసంగించారు. అనంతరం నల్గొండ చేరుకున్న లక్ష్మన్‌కు కార్యకర్తలు బైక్‌ర్యాలీతో స్వాగతం పలికారు. నల్గొండలో రాత్రి బస చేశారు.

డిసెంబర్ 9న నల్గొండ పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. నల్గొండ ఫ్లోరైడ్ నివారణకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. పార్టీ కోర్ కమిటీ సమావేశంలో పాల్గొని సంస్థాగత నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం జిల్లా ఇంచార్జులు, మండలాధ్యక్షులతో సమావేశమై పార్టీ భవిష్యత్ కార్యాచరణపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది ముస్లిం మహిళలు లక్ష్మన్ సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం హుజూర్‌నగర్ చేరుకున్న లక్ష్మన్‌కు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. హుజూర్‌నగర్ నుండి మేళ్లచెరువు వరకు వేల సంఖ్యలో కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి 'నిరుద్యోగ గర్జన'లో పాల్గొన్నారు. ఈ సభలో మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యపై బిజెపి పోరాడుతుందని తెలిపారు. అటు నుంచి భువనగిరి చేరుకున్న లక్ష్మన్‌కు గిరిజనమోర్చా కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఆ రాత్రి భువనగిరిలో బస చేశారు. డిసెంబర్ 10న యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో నిర్వహించిన జిల్లా శక్తి కేంద్రాల సమావేశంలో పాల్గొని వారికి మార్గదర్శనం చేశారు. డా॥ లక్ష్మన్ చేపట్టిన జిల్లా పర్యటన కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపింది.



–జనసందేశ్ ప్రతినిధి



వర్తమానం

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

డిసెంబర్ 8న భద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించిన 'నవనిర్మాణ సమ్మేళనం'లో డా॥ లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా పార్టీ శ్రేణులను సమాయత్తం చేశారు. ఈ సమావేశంలో ప్రసంగిస్తూ.. 2019 ఎన్నికల్లో ఘన విజయ సాధనే లక్ష్యంగా తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. నరేంద్రమోదీ నాయకత్వం.. అమిత్ షా మార్గదర్శకత్వంలో వచ్చే ఎన్నికల్లో తెలంగాణలోనూ బిజెపి ప్రభుత్వం ఏర్పడబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

ఆదివాసీ, గిరిజన యువకులు ఉపాధి లేక ఉద్యోగాల కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిరుద్యోగుల కష్టాలు తీర్చడంలో తీవ్రంగా విఫలమైందని విమర్శించారు.



మూతపడ్డ పరిశ్రమల్ని తెరిపిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కేసీఆర్.. అధికారంలోకి వచ్చాక ఒక్క పరిశ్రమనూ తెరిపించలేదని ధ్వజమెత్తారు. కాగజ్‌నగర్ పేపర్ మిల్లు, బోధన్ చక్కెర పరిశ్రమ మూతపడటంతో వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారని, వారిని ఆదుకు నేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు, కార్మికులకు ఇళ్లు కట్టిస్తామని వాగ్దానాలు చేసిన కేసీఆర్.. వారికి కూడా మొండిచేయి చూపారన్నారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బీసీల సమస్యలపై బిజెపి నిరంతర పోరాటాలు చేస్తోందన్నారు. బీసీల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకే సీఎం కేసీఆర్ వెంటనే బీసీల సమావేశాన్ని ఏర్పాటు చేశారని డాక్టర్ లక్ష్మణ్ తెలిపారు.

మజ్లిస్‌తో అంటకాగుతున్న కేసీఆర్ మతోన్మాద చర్యలకు పాల్పడుతూ.. బీసీలకు అన్యాయం చేసేలా వ్యవహరిస్తున్నారన్నారు. తెలంగాణలో విమోచనం కోసం నైజాం ప్రభువుపై పోరాటం చేసిన కొమురం భీం, చాకలి ఐలమ్మ లాంటి ఎందరో త్యాగధనుల స్ఫూర్తిని విస్మరించిన కేసీఆర్ మజ్లిస్‌తో జట్టుకట్టి స్వార్థ రాజకీయాలకు పాల్పడటం హేయమని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చినా సకల జనుల కష్టాలు తీరడం లేదని, సొంత రాష్ట్రంలోనూ అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో రైతుల సమస్యలు పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. వచ్చే 2019 ఎన్నికల్లో రాష్ట్ర అసెంబ్లీలో పాగా వేయడం ఖాయమని, కార్మికులు, కర్షకులు అన్నివర్గాల ప్రజలు ఇప్పుడు బిజెపి వైపు ఆశాభావంతో చూస్తున్నారని ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ ఎస్. అమర్‌నాథ్, రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి, బిజెవైఎం అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉప్పల శారద తదితరులు పాల్గొన్నారు. ఈ సభకు డా॥ కె.లక్ష్మణ్ కార్యకర్తలతో కలిసి బైక్ పై ర్యాలీగా వచ్చారు.

**–జనసందేశ్ ప్రతినిధి**





నేను, నా దేశం – ఈ రెంటిలో నా దేశమే నాకు ముఖ్యమైనది. – డా॥ బి.ఆర్.అంబేద్కర్

# ఉద్యోగాలడిగితే కేసులు పెడుతున్నారు!



రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు తీవ్రంగా కలచివేస్తున్నాయని డా॥ కె.లక్ష్మణ్ అన్నారు. డిసెంబర్ 9న మేళ్లచెరువులో నిర్వహించిన నిరుద్యోగ గర్జనలో పాల్గొన్న లక్ష్మణ్.. ప్రభుత్వం నిరుద్యోగ సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగుల్లో నిరాశ, నిస్పృహలు పెరిగి యువత, నిరుద్యోగులు తీవ్ర అసహనంతో ఉన్నారని విమర్శించారు. లక్షలాది మంది నిరుద్యోగులు బీఎడ్ పూర్తి చేసి డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారని, కేసీఆర్ ప్రభుత్వం వెంటనే డీఎస్సీతో పాటు ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ప్రకటనలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని మండి పడ్డారు.


పోరాట జిల్లాగా పేరున్న నల్గొండ జిల్లాలో సురక్షిత మంచినీరు కూడా అందక ప్రజలు ఫ్లోరైడ్ బారినపడి అవిటి వాళ్లుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గిరిజన తల్లులు ఆకలితో అలమటిస్తూ పేదరికాన్ని అనుభవిస్తున్నారని, చివరికి కన్న బిడ్డల్ని సంతలో సరుకుల్ని అమ్మినట్లు వేయి.. రెండు వేల రూపాయలకు విక్రయించడం అత్యంత దయనీయమని వాపోయారు. ప్రజలకు కనీస తాగునీరు కూడా అందించకుండా ఈ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వాలని యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నా కేసీఆర్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, ఉద్యోగాలు అడిగితే పోలీసుల చేత లాఠీచార్జ్ చేయిస్తూ.. అక్రమ కేసులు బనాయిస్తోందన్నారు. సొంత రాష్ట్రం సిద్ధించినా... తెలంగాణలో అణచివేత అలాగే కొనసాగుతోందని డా॥ లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ప్రస్తావించిన లక్షా 12 వేల ఉద్యోగాలు భర్తీ చేసే వరకు బిజెపి పోరాటాలు కొనసాగిస్తదని హెచ్చరించారు. మూడున్నరేళ్లలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వకపోవడం దారుణమని లక్ష్మణ్ విమర్శించారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ వాటా కింద రావాల్సిన ఉద్యోగాలు వచ్చినా వాటిని ఈ ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. లక్షల కొలది ఉద్యోగ ఖాళీలున్నా.. వాటిని భర్తీ చేయకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని లక్ష్మణ్ దుయ్యబట్టారు.



కేసీఆర్ ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, బీసీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేంతవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. జనభా నిష్పత్తి ఆధారంగా ఎస్సీ, ఎస్టీ నిధుల్ని ఖర్చు చేయడం లేదని అన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ఇంతవరకు తండాలను పంచాయతీలుగా మార్చలేదని ఆయన దుయ్యబట్టారు. ప్రాజెక్టులకు భూసేకరణ చేపడుతున్న ప్రభుత్వం నిర్వాసితులకు తగిన న్యాయం చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా.. పేదల సమస్యల్ని పరిష్కరించినవారే లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సకల జనుల సమస్యలు తీరాలంటే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, సబ్బండ వర్ణాల ప్రజలు ఇప్పుడు బిజెపి వైపు చూస్తున్నారని డా॥ లక్ష్మణ్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చింతా సాంబమూర్తి, డా॥ జి.మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొణతల సత్యనారాయణ, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొబ్బ భాగ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.■



వర్తమానం

# అన్నదాతపై టీఆర్ఎస్ కక్ష సాధిస్తోంది!

పండించిన పంటకు గిట్టుబాటు ధర అడిగితే రైతుల చేతులకు బేడీలు వేసి జైల్లో పెట్టిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ విమర్శించారు. అన్నదాతలను అవమాన పరిచి, వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం సిగ్గుచేటని దుయ్యబట్టారు. డిసెంబర్ 7న ఖమ్మంలో ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగిన కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో డా॥ లక్ష్మన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో లక్ష్మన్ ప్రసంగిస్తూ.. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని రైతులకు అండగా నిలిచిందని స్పష్టం చేశారు. అన్నదాతలకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా రాష్ట్రం ప్రభుత్వం ఖర్చు చేయడంలేదని విమర్శించారు. టీఆర్ఎస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు కలవరపరుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయాభివృద్ధికి మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల అన్నదాతలు సానుకూలంగా ఉన్నారని అన్నారు.

నకిలీ విత్తనాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఈ ప్రభుత్వం ఆదుకోకపోవడం దారుణమని విమర్శించారు. ప్రధానమంత్రి పసల్ బీమా పథకం అమల్లో ఉన్నప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రైతులకు ఇచ్చిన పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకంతో రైతులకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ ప్రధాని నరేంద్రమోదీకి పేరువస్తుందని ఫసల్ భీమాను ప్రచారం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం స్వార్థం వల్ల వేలాది మంది రైతులు తీవ్ర నష్టాలకు గురైనారని.. దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని తేల్చి చెప్పారు.

ఇప్పటికే తెలంగాణలో మోదీ పవనాలు బలంగా వీస్తున్నాయని, టీఆర్ఎస్‌కు ప్రత్యామ్యాయంగా బిజెపి ఎదుగుతోందని ఆయన అన్నారు. కార్మికులు, కర్షకులు, ఉద్యోగ వర్గాలు, బడుగులు, బలహీనులు అంతా బిజెపి వైపు ఆశాభావంతో ఎదురు చూస్తున్నారని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్ రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి శ్రీధర్, కిసాన్ మోర్చా నాయకులు, మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

## రాష్ట్ర కిసాన్ మోర్చా డిమాండ్స్:



- రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లించాలి. పత్తికి రూ.1000, వరికి రూ.500, కందులుకు రూ.1000, మొక్కజొన్నకు రూ.500, సోయాబీన్‌కు రూ.1000, చెరకుకు రూ.1000 బోనస్ చెల్లించాలి.
- 60 సంవత్సరాలు నిండిన రైతుకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ చెల్లించాలి.
- దళిత, గిరిజన రైతులకు ఇస్తానన్న మూడెకరాల భూపంపిణీ హామీ నెరవేర్చాలి.
- రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇవ్వాలి.
- రైతుల పిల్లలకు "రైతు గురుకుల పాఠశాలలు" ఏర్పాటు చేయాలి. వారి ఉన్నత చదువుల కోసం 50 శాతం ఫీజులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలి.
- అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.
- రాష్ట్రంలో ఫసల్ బీమా యోజనను సక్రమంగా అమలు చేయాలి.
- నిజాం చక్కెర ఫ్యాక్టరీని పునరుద్ధరించి చెరకు రైతులను ఆదుకోవాలి.
- అసెంబ్లీకి లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామన్న హామీ నెరవేర్చాలి.
- రాష్ట్ర ప్రభుత్వం రూ. 5వేల కోట్లతో వ్యవసాయ ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలి.
- కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం కల్పించిన ఏకీకృత ప్యాకేజీ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో వర్తింపచేయాలి.



మహాద్భుతాలను సాధించడానికి దృఢ నమ్మకం మూలం. – స్వామి వివేకానంద



# ప్రభుత్వానికి బాచుపల్లి తెలుగు విశ్వవిద్యాలయం కనిపించడం లేదా..!?



ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించడంలో చూపిన శ్రద్ధలో పదోవంతు బాచుపల్లి తెలుగు విశ్వవిద్యాలయంపై చూపించి ఉంటే విశ్వవిద్యాలయం అభివృద్ధి చెంది విద్యార్థులకు మేలు జరిగి ఉండేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ వ్యాఖ్యానించారు. డిసెంబర్ 16న బాచుపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని లక్ష్మన్ నేతృత్వంలోని బిజెపి నేతలు సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న విశ్వవిద్యాలయంలోని విద్యార్థుల అవస్థలు చూసి ఆవేదన చెందారు.

తెలుగు విశ్వవిద్యాలయం ఒకేచోట విశాలమైన స్థలంలో ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో నగర శివారులోని బాచుపల్లిలో 100 ఎకరాలలో 2003లో శంకుస్థాపన చేశారు. 2005లో 50 గదులతో ఒక హాస్టల్, లైబ్రరీతో పాటు పరిపాలనా భవనం పూర్తి చేశారు. 2009 నుంచి ఈ విశ్వవిద్యాలయం పూర్తిస్థాయిలో కార్యకలాపాలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు అతీగతీ లేదు. తెలంగాణ ఏర్పడి మూడున్నరేళ్లు అవుతున్నా టీఆర్ఎస్ ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదు. దీంతో ఈ విశ్వవిద్యాలయం ప్రాంగణాన్ని డా॥ లక్ష్మన్ సందర్శించారు. ఏ విధమైన సౌకర్యాలు లేని హాస్టల్ గదులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కాలుష్యంతో నిండిన వాటర్ ట్యాంక్‌లను, ఆ ప్రాంగణంలో చనిపోయిన కొండచిలువను చూసి షాక్ తిన్నారు. ఉపయోగంలోలేని గ్రంథాలయాన్ని, పరిపాలనా భవనాన్ని పరిశీలించారు. విద్యార్థులను అడిగి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. బాచుపల్లి నుంచి ఓయూ క్యాంపస్, పబ్లిక్ గార్డెన్స్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం వెళ్లాల్సి ఉందని, అయితే తమకు తగిన బస్సు సౌకర్యం కూడా లేదని విద్యార్థులు తమ గోడు వెళ్ల బోసుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ బిడ్డలు నానా ఇబ్బందులు పడుతున్నారని డా॥ లక్ష్మన్ పేర్కొన్నారు. గతంలో వంద మంది విద్యార్థులు ఉండేవారు కానీ ఇప్పుడు 30 మంది విద్యార్థులకే పరిమితమైందని, హాస్టల్‌లో మంచినీటి వసతి సరిగ్గా లేదని, వాటర్ ట్యాంక్‌లు పూర్తిగా దెబ్బతిన్నాయని, మంచినీరు కలుషితమవుతున్నా పట్టించుకునే వారులేరని ఆవేదన వ్యక్తం చేశారు. బాచుపల్లి ప్రాంగణం శిథిలావస్థకు చేరుకుందని, పాములు సంచరిస్తున్నాయని, భయంభయంతో విద్యార్థులు నివాసముంటున్నారని వాపోయారు. కనీసం కేర్‌టేకర్ అందుబాటులో లేరని, విశ్వవిద్యాలయ ఉపకులపతి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా బాచుపల్లి ప్రాంగణాన్ని సందర్శించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దాదాపు వెయ్యి కోట్ల రూపాయల విలువైన భూమిలో విశ్వవిద్యాలయం నిర్మాణం చేపడితే, దానిని సద్వినియోగం చేసుకోకపోవడం సరికాదన్నారు. విశ్వవిద్యాలయం స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని తెలిపారు. 2009 నుంచి పూర్తి కార్యకలాపాలు కొనసాగిస్తామని శాసనసభ సాక్షిగా నాటి ప్రభుత్వం ప్రకటించినా ఇంతవరకు మోక్షం కలగలేదని విమర్శించారు. క్యాంపస్ ముళ్ల చెట్లతో దర్శనమిస్తుందని, కనీసం లోపలకు రావడానికి కూడా సరైన రోడ్లు లేవని, ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. బాచుపల్లిలో తెలుగు విశ్వవిద్యాలయం ఉందన్న విషయం ఈ ప్రభుత్వానికి తెలుసా అనేది అనుమానంగా ఉందని ఎద్దేవా చేశారు.

కళలు, తెలుగు, వివిధ వృత్తి విద్యాశిక్షణ విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని పేద, బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందేవిధంగా విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. తెలుగు విశ్వవిద్యాలయం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడాలని హితువు పలికారు. తెలుగు ప్రజల మనోభావాలకు ప్రతీక అయిన తెలుగు విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించి తెలుగు భాషను, సాహిత్యాన్ని, కళలను ప్రోత్సహించాలని లక్ష్మన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగు విశ్వవిద్యాలయం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని బిజెపి తీవ్రంగా పరిగణిస్తుందని, బాచుపల్లిలో విశ్వవిద్యాలయాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాని పక్షంలో తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని చేపడుతామని డా॥ లక్ష్మన్ హెచ్చరించారు.

ప్రపంచ తెలుగు మహాసభలను అట్టహాసంగా నిర్వహిస్తే సరిపోదని, న్యాయ వ్యవస్థలో కూడా విధిగా తెలుగులో వాదనలు వినిపించాలని, తీర్పులు కూడా తెలుగులో వెలువరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అధికార భాష సంఘం విధివిధానాలు కూడా పూర్తిగా తెలుగులోనే ఉండాలని, నిర్బంధంగా తెలుగును అమలు చేయాలన్నారు. సచివాలయంలో గానీ, రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో గాని తెలుగును ఎంతవరకు ఉపయోగిస్తున్నారో ప్రభుత్వం తెలియజేయాలన్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగులో ఉత్తర్వులు జారీ చేయడం లేదని, తెలుగులో కార్యకలాపాలు నిర్వహించడం లేదని, ఈ మహాసభల ద్వారానైనా తెలుగును అమలు చేస్తామని స్పష్టత ఇవ్వాలని డా॥ లక్ష్మన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ బృందంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా॥ ఎస్.మల్లారెడ్డి, పి.మోహన్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ తదితరులు ఉన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**



డా॥ బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 6న కరీంనగర్ జిల్లా రేకుర్తి గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న బిజెపి కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి పొల్సాని సుగుణాకర్ రావు, ఇతర నాయకులు



డిసెంబర్ 6న డా॥ బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులతో కలిసి ఆ మహనీయుడికి నివాళులు అర్పించిన బిజెపి మేడ్చల్ జిల్లా నేతలు వేరమల్ల కేశవరావు, మణిభూషణ్, శ్రీకాంత్, రాము తదితరులు



డిసెంబర్ 6న డా॥ బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హైదర్‌గూడలో ఆ మహనీయుడికి నివాళులు అర్పించిన బిజెపి అత్తాపూర్ డివిజన్ నాయకులు



డా॥ బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని డిసెంబర్ 6న హైదరాబాద్ నాంపల్లిలోని దేవీబాగ్ కూడలిలో ఆ మహనీయుడికి నివాళులు అర్పించిన హైదరాబాద్ ఎస్సీ మోర్చా నేతలు అనిల్ బాబు, నరేష్, హరికిషన్, కాంతి కిరణ్, ఆశారాం సోని, పవన్ కుమార్, వెంకటేశ్వర స్వామి, తదితరులు



డిసెంబర్ 6న డా॥ బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జీహెచ్ఎమ్సీ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ఆ మహనీయుడికి నివాళులు అర్పించిన అడికె జనార్ధన్ తదితర బిజెపి నాయకులు



డిసెంబర్ 6న డా॥ బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహబూబ్‌నగర్‌లో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా అధ్యక్షురాలు పద్మజా రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితర బిజెపి నాయకులు



డిసెంబర్ 6న డా॥ బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వరంగల్ అర్బన్ జిల్లా కార్యాలయంలో ఆ మహనీయుడికి నివాళులు అర్పించిన జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే మందాడి సత్యనారాయణ, మాతంగి రమేశ్, యాదగిరి, అమరేందర్ రెడ్డి, కొలను సంతోష్, జగదీశ్వర్, నర్సింగ్ గౌడ్ తదితర బిజెపి నాయకులు



డా॥ బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 6న స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న బిజెపి నిజామాబాద్ జిల్లా నేతలు



భూ ప్రపంచం మన మాతృభూమి – సమస్త మానవాళీ మన జాతి. – శ్రీ వీర సావర్కార్



ఓయూలో ఎమ్మెస్సీ విద్యార్థి మురళీ ఆత్మహత్యకు నిరసన డిసెంబర్ 5న కొత్తగూడెంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన యెర్రా కామేశ్, మల్లేశ్, రమేశ్, రవి కుమార్ తదితర బిజెపి నాయకులు



నిబంధనలకు విరుద్ధంగా మైనర్లకు మద్యం అమ్ముతున్న జూబ్లీహిల్స్ వాపర్ పబ్‌కు వ్యతిరేకంగా బీజేవైఎం హైదరాబాద్ అధ్యక్షుడు ఏ.వినయ్ ఆధ్వర్యంలో ఆందోళన



బిజెపి రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ జాయింట్ కన్వీనర్ హరీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలో క్రీడాపోటీలు, విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ జి.మనోహర్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ డి.సతీశ్ గౌడ్



డిసెంబర్ 10న యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జరిగిన సోషల్ మీడియా వర్క్‌షాప్‌లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, ఐటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ వెంకటరమణ తదితరులు



డిసెంబర్ 16న పాత ఖమ్మంకు చెందిన జిల్లాల దళిత, గిరిజనుల సమావేశంలో దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సన్నె ఉదయ్ ప్రతాప్ తదితరులు



డిసెంబర్ 8న వికారాబాద్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న శివసాగర్ ప్రాజెక్టును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పటేల్ రవిశంకర్ తదితరులు



దళితులకు మూడెకరాల భూపంపిణీ హామీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 12న నల్గొండ జిల్లా నకిరేకల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు బిజెపి నేతల ధర్నా, పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాకి పాపయ్య, చింతా ముత్యాల్ రావు తదితరులు



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ సమక్షంలో మాజీ సైనికోద్యోగుల విభాగం రాష్ట్ర కన్వీనర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన 50 మంది మాజీ సైనికోద్యోగులు



ముఖచిత్ర కథనం

# గుజరాత్, హిమాచల్‌లో కమల బావుట

• భువన

ఊహించిందే జరిగింది. ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెంటే ఉన్నారని తేలింది. బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్ షా వ్యూహాల పదును మరింత పెరిగిందని తెలిసొచ్చింది. అంకితభావంతో పనిచేసే కార్యకర్తల కృషి ఫలించింది. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయ బావుటా ఎగరవేసింది. బలమైన సైద్ధాంతిక మూలాలున్న బిజెపికి, సుపరిపాలనతో దేశాన్ని అభివృద్ధి పథంపై పరుగులు పెట్టిస్తోన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి తిరుగులేదని మరోసారి నిరూపితమైంది. 1995 నుంచి గుజరాత్‌లో ప్రతీ ఎన్నికల్లోనూ అప్రతిహతంగా విజేతగా నిలుస్తూ వస్తున్న బిజెపి రికార్డు స్థాయిలో ఆరోసారీ అధికారాన్ని నిలబెట్టుకుంది. అటు కాంగ్రెస్‌ను గద్దెదించి హిమాచల్ ప్రదేశ్‌నూ కైవసం చేసుకుంది. వీరభద్రసింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హిమాచల్ ఓటర్లు ఇంటికి సాగనంపారు. బిజెపికి అద్భుత విజయాన్ని అందించారు. దీంతో కాంగ్రెస్ ఖాతా నుంచి మరో రాష్ట్రం గల్లంతైంది.

182 స్థానాలున్న గుజరాత్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 92 సీట్లు అవసరం కాగా బిజెపి 99 సీట్లు సొంతం చేసుకుంది. మొత్తం 49.1 శాతం ఓట్లు బిజెపికే పడ్డాయి. కాంగ్రెస్ 77 స్థానాలు దక్కించుకుంది. భారతీయ ట్రైబల్ పార్టీకి రెండు, ఎన్సీపీకి ఒకటి, స్వతంత్రులకు మూడు స్థానాలు దక్కాయి. మూడు సామాజిక వర్గాల నుంచి ముగ్గురు నేతలు కాంగ్రెస్‌తో జతకట్టి, ఉన్నవి లేనివి కల్పించి జీఎస్టీ, పెద్దనోట్ల రద్దుపై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు మాత్రం బిజెపిపైనే నమ్మకం ఉంచారు. కాంగ్రెస్‌కు మరోసారి బుద్ధి చెప్పారు. గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ 53 వేల ఓట్ల ఆధిక్యంతో నెగ్గారు.

68 స్థానాలున్న హిమాచల్ ప్రదేశ్‌లో బిజెపి 44 సీట్లను కైవసం చేసుకుంది. 48.8 శాతం ఓట్లు బిజెపికి పడ్డాయి. ఇప్పటివరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ 21 సీట్లతో సరిపెట్టుకోగా, ఇతరులకు 3 సీట్లు దక్కాయి.

గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లలో విజయఢంకా మోగించిన నేపథ్యంలో బిజెపి పాగా వేసిన రాష్ట్రాల సంఖ్య 19కి చేరింది. మోదీ ప్రభంజనంతో పార్టీ గుజరాత్‌లో అధికారాన్ని నిలబెట్టుకోవడంతో పాటూ, కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్‌నూ కైవసం చేసుకుంది. దీంతో బిజెపి ఖాతాలో మరో రాష్ట్రం వచ్చి చేరింది. దేశంలో బిజెపి రోజురోజుకూ విస్తరిస్తోంది. యూపీ, ఎంపీ, ఉత్తరాఖండ్, హరియాణా, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అసోం, ఝార్ఖండ్‌లలో బిజెపి అధికారంలో ఉంది. తాజాగా గుజరాత్‌లో అధికారాన్ని నిలబెట్టుకోవడంతో పాటు, హిమాచల్ ప్రదేశ్‌ను కైవసం చేసుకుంది. జమ్మూకాశ్మీర్, సిక్కిం, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, నాగాలాండ్, మహారాష్ట్ర, గోవా, మణిపూర్‌లలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు అధికారంలో ఉన్నాయి. 'కాంగ్రెస్ ముక్త భారత్' దిశగా మరో ముందడుగు పడింది. ■

**శాసనసభ ఎన్నికల ఫలితాలు 2017**

**గుజరాత్**

మొత్తం స్థానాలు **182**

| | బిజెపి | కాంగ్రెస్ | ఇతరులు |
|---|---|---|---|
| ఓట్ల శాతం → | 99 | 77 | 6 |
| | 49.1% | 44.4% | 9.5% |

**శాసనసభ ఎన్నికల ఫలితాలు 2017**

**హిమాచల్ ప్రదేశ్**

మొత్తం స్థానాలు **68**

| | బిజెపి | కాంగ్రెస్ | ఇతరులు |
|---|---|---|---|
| ఓట్ల శాతం → | 44 | 21 | 3 |
| | 48.8% | 41.7% | 9.5% |



చేయడానికి చాలా సమయం పట్టేలా ఉందంటూ యువత వదిలిపెట్టిన పనిని చేయడానికి వృద్ధాప్యం సిద్ధమవుతుంది. – సోమర్‌సెట్ మామ్

విశ్లేషణ

# ఎన్నికలు చెబుతున్న పాఠాలు

• రాకా



గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. విజయం ఎవరిదన్న విషయంలో ఏనాడూ, ఏ దశలోనూ ఎవరికీ సందేహాలు లేవు. భారతీయ జనతా పార్టీ రెండు చోట్లా విజయం సాధించి తీరుతుందన్నది ముందస్తుగానే అందరికీ తెలుసు.

నిజానికి ఈ ఎన్నికల నుంచి ఏం నేర్చుకోవాలన్నదే అతి ముఖ్యమైన విషయం. ఈ ఎన్నికలు 2019 ఎన్నికలు ఏ విధంగా ఉండబోతున్నాయో అర్థం చేసుకోవడానికి, జాతీయవాద శక్తులకు ఎలాంటి సవాళ్లు ఎదురు కానున్నాయో గుర్తించేందుకు చాలా ఉపయోగపడతాయి. ఈ నేపథ్యంలో గుజరాత్ ఫలితాలనే కాదు, ప్రచార సరళిని, జాతీయవాద వ్యతిరేకశక్తుల వ్యూహాన్ని కూడా లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. అన్నిటికన్నా ముందు గుర్తించాల్సిన విషయం ఇది రెండో, మూడో పార్టీల మధ్యో, లేక నలుగురో అయిదుగురో నాయకుల మధ్యో జరుగుతున్న పోరాటం కాదు. రెండు రాష్ట్రాల అసెంబ్లీల్లో అధికారం కోసం చేసే పోరాటం అంతకన్నా కాదు. ఇది రెండు దృక్పథాల మధ్య, రెండు ఆలోచనా విధానాల మధ్య జరుగుతున్న పోరు. దేశం విషయంలో రెండు విరుద్ధ దృక్పథాల మధ్య జరుగుతున్న పోరు. కాబట్టి గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలు, ఆ తరువాత జరిగే కర్నాటక తదితర రాష్ట్రాల పోరు, ఆ మాటకొస్తే 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికలు సైతం సైద్ధాంతిక కురుక్షేత్రానికి ముందు జరిగే క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్ మాత్రమే. కాబట్టి రెండు రాష్ట్రాల ఎన్నికల గెలుపుతో ఆగిపోవడం, కాస్త అలసట తీర్చుకోవడానికి అవకాశమే లేదు. ఎందుకంటే జరుగుతున్నవి ఒక మహా యుద్ధంలోని చిన్న పోరాటాలు మాత్రమే.

### కుల, ప్రాంతీయ తత్వాలే విపక్షాల ఆయుధాలు

రెండవ అతి ముఖ్యమైన పాఠం ఏమిటంటే జాతీయవాదాన్ని దెబ్బతీయడానికి విపక్షాల వద్ద ఉన్న ఆయుధాలు రెండు. ఒకటి కుల విద్వేషాలను పెంచడం. రెండవది ప్రాంతీయ వాదాన్ని పెంచడం. మతం ఇక వారికి ఆయుధం కాదు. మైనారిటీ ఓటుబ్యాంకుల రాజకీయం ఈ దేశంలో ఇక నడవదు. మత విద్వేషాలను పెంచి రాజకీయ పబ్బం గడుపుకోవడం ఇక సాధ్యం కాదు. అందుకే గుజరాత్ ఎన్నికల్లో చాలా స్పష్టంగా కాంగ్రెస్ నాయకులెవరూ మసీదుల గడపలు తొక్కలేదు. గుజరాత్ అల్లర్ల గురించి ఒక్క రాజకీయ నాయకుడు కూడా మాట్లాడలేదు. గుజరాత్ లోపలా, వెలుపలా ఈ విషయంపై ఒక్క నాయకుడు కానీ, బిజెపి వ్యతిరేక నేత, విమర్శకుడు, విశ్లేషకుడు కూడా మాట్లాడలేదన్నది గమనించాలి. తీస్తా సెతల్వాడ్ వంటి వారు కేసుల రాజకీయం చేసి హడావిడి చేయలేదు. హర్ష మందర్ వంటి వారు నోరు మెదపలేదు. సంజీవ్ భట్ వంటి మాజీ పోలీసులూ ఒక్క మాట మాట్లాడలేదు. ఒక వ్యూహంలో భాగంగా గుజరాత్ అల్లర్లను ప్రస్తావించలేదు.

### నకిలీ హిందుత్వాన్ని గుర్తించాలి

రెండవది – రాహుల్ గాంధీ, అహ్మద్ పటేల్ సహా అందరు కాంగ్రెస్ నేతలు మందిరాల చుట్టూ చక్కర్లు కొట్టారు. దేవుడికి దణ్ణాలు పెట్టుకున్నారు. తిలకాలు దిద్దుకున్నారు. ప్రసాదాలు తిన్నారు. తీర్థాలు తీసుకున్నారు. ఇది హిందుత్వం పట్ల ప్రేమతో చేసింది కాదు. ఇది ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నం. కాబట్టి విపక్షాల చేతిలో ఉన్న రెండే రెండు ఆయుధాలు కులం, ప్రాంతీయవాదం. ఈ రెండింటినీ రాబోయే రోజుల్లో బిజెపియేతర పార్టీలన్నీ చాలా గట్టిగా ఉపయోగిస్తాయన్నది ఈ ఎన్నికల్లో రుజువై పోయింది. మమతా బెనర్జీ, సిద్ధరామయ్య వంటి వారు ప్రాంతీయ తత్వాన్ని, కులతత్వాన్ని పెద్ద ఎత్తున రెచ్చగొట్టడానికి ప్రయత్నించే అవకాశాలు చాలా ఉన్నాయి. ఇప్పటికే వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్తున్న కర్నాటకలో సిద్ధరామయ్య ఈ ప్రాంతీయతత్వాన్ని ఎలా రెచ్చగొడుతున్నారో మనం చూస్తూనే ఉన్నాం. కన్నడ భాష పేరిట ఆయన ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొడుతున్నారు. రాబోయే రోజుల్లో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది.

### కుల రాజకీయాలే కాంగ్రెస్‌కు ఆయువు పట్టు

కులతత్వాన్ని పెంచిపోషించి, జాతిని దెబ్బతీసే ప్రయత్నాలు కూడా చాలా జరగబోతున్నాయి. గుజరాత్ అందుకు ఒక పెద్ద ఉదాహరణ. గుజరాత్‌లో కాంగ్రెస్ కులరాజకీయాలను ముందుకు తెచ్చింది. హార్దిక్ పటేల్ పేరిట పటేళ్లను రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది. హార్దిక్‌కు అండదండలు అందించింది కాంగ్రెస్ పార్టీయే. అదేవిధంగా హార్దిక్ చేపట్టిన పాటీదార్లకు వ్యతిరేకంగా జరిగే ఓబీసీ, క్షత్రియ నేతల ఆందోళనకు నాయకత్వం వహించిన అల్పేష్ ఠాకోర్ కూడా కాంగ్రెస్ తరఫున


ఎన్నికల్లో నిలుచుని, గెలిచారు. అంటే అటు పటేళ్లను, ఇటు ఓబీసీ క్షత్రియులను రెచ్చగొట్టి లాభపడేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. అయితే హార్దిక్ కాంగ్రెస్‌లో చేరలేదు. ఎందుకంటే పటేళ్లు ఆర్థికంగా రాజకీయంగా ముందు వరుసలో ఉన్నవారు. కాబట్టి వారు వస్తే ఓబీసీల ఓట్లు పోతాయన్న భయం కాంగ్రెస్‌ను పట్టుకుంది. మరో విషయం ఏమిటంటే పటేళ్ల ఓట్ల కోసం కేశూభాయి పటేల్ 2012లో ఒకపార్టీనే పెట్టి ఎన్నికల్లో పోటీ చేశారు. ఫలితం ఏమిటో అందరికీ తెలుసు. కాబట్టి పటేళ్లను బిజెపికి దూరం చేయాలే తప్ప వారిని కాంగ్రెస్‌లో కలుపుకోకూడదు. అందుకే హార్దిక్ రాహుల్ గాంధీని, అహ్మద్ పటేల్‌ను పలుమార్లు కలిసినా ఆయన కాంగ్రెస్‌లో చేరలేదు. అల్పేష్ ఠాకూర్ కాంగ్రెస్‌లో చేరినట్టు చాలా పెద్దెత్తున్న ప్రచారం చేశారు. కానీ వాస్తవం ఏమిటంటే ఆయన తండ్రి ఖోడాభాయి ఠాకొర్ సీనియర్ కాంగ్రెస్ నేత. కాబట్టి ఇదంతా కాంగ్రెస్ ఆడిన కుల రాజకీయం మాత్రమే నన్నది అర్థం చేసుకోవాలి. ఇలాగే షెడ్యూల్డు కులాలను చేరదీయాలని కాంగ్రెస్ జిగ్నేష్ మేవానీని ముందుకు తీసుకువచ్చింది.




గతంలో కాంగ్రెస్ గుజరాత్‌లో కెహెచ్‌ఏఎం (ఖామ్) రాజకీయం చేసింది. కె అంటే క్షత్రియ, హెచ్ అంటే హరిజన్, ఏ అంటే ఆదివాసి, ఎం అంటే ముస్లిం. బిజెపి ఈ కులసమీకరణలను బద్దలుగొట్టగలిగింది. ఈ సారి కాంగ్రెస్ ఖాప్ రాజకీయం చేసింది. అంటే అల్పేష్, భరత్ సింగ్ సోలంకీ నేతృత్వంలో క్షత్రియ, ఓబీసీలు, జిగ్నేష్ నేతృత్వంలో షెడ్యూల్డు కులాలు, హార్దిక్ నాయకత్వంలో పటేళ్లను కలుపుకొని, గిరిజన, ముస్లిం ఓట్లు ఎలాగో తమకే ఉంటాయి కాబట్టి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రయత్నించింది. అంటే కాంగ్రెస్ గెలిచి ఉంటే గుజరాత్ కుల ఘర్షణల కుట్రల కేంద్రంగా మారిపోయి ఉండేది. గుజరాత్‌లో కాంగ్రెస్ సీట్లు పెరిగాయి కాబట్టి కాంగ్రెస్ దానితో పాటు ఇతర ప్రాంతీయ పార్టీలు ఈ కుల కుట్రలకు పాల్పడి, సమాజాన్ని చీల్చే ప్రయత్నాలు చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

### ముసుగు కమ్యూనిస్టుల ప్రమాదం

మరొక సవాలు కూడా ఉంది. అదేమిటంటే కమ్యూనిస్టులు తాము కమ్యూనిస్టులుగా పోరాడినట్టయితే గెలిచే అవకాశాలు లేవు కాబట్టి వేర్వేరు సంస్థల పేర్లతో ఎన్నికల్లో పోరాడి, కుల చిచ్చు పెట్టి విజయం సాధించవచ్చు. జిగ్నేష్ మేవానీ అందుకు తాజా ఉదాహరణ. జిగ్నేశ్ మేవానీ కమ్యూనిస్టు పార్టీకి చెందిన వాడు. ఢిల్లీ జంతర్ మంతర్‌లో వామపక్షీయులు ఏర్పాటు చేసే అన్ని కార్యక్రమాల్లోనూ జిగ్నేశ్ ఖాయంగా ఉంటాడు. అంతేకాదు అంబేద్కర్ మార్క్స్ అంత గొప్ప ఆలోచనాపరుడు కాదని బహిరంగంగా ప్రకటించిన వాడు. సీపీఐకి చెందిన జేఎన్‌యూ విద్యార్థి సంస్థ నేత కన్హయ్య కుమార్‌తో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. కానీ గుజరాత్ ఎన్నికల నేపథ్యంలో కేరళ కమ్యూనిస్టులు ఆయనను ఒక కార్యక్రమానికి పిలిస్తే ఆయన వెళ్లలేదు. ఎందుకంటే తాను కమ్యూనిస్టు అని తెలిస్తే ఓట్లు పడవు కాబట్టి దళితవాద ముసుగు వేసుకోవడానికి ఆయన ఇష్టపడ్డాడు. ఆమ్‌ఆద్మీ పార్టీ ముసుగులోనూ గోపాల్ రాయ్ వంటి మాజీ నక్సలైట్లు రాజకీయ రంగ ప్రవేశం చేశారు. కాబట్టి రాబోయే రోజుల్లో ఇలాంటి జిగ్నేశ్ వంటి నేతలు చాలా మంది పుట్టుకురావడం ఖాయం. ఈ సవాలును





ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. – దీన్‌దయాళ్జీ

ఎదుర్కొనేందుకు జాతీయవాద శక్తులు సన్నద్ధంగా ఉండాలి.

ఇలాంటి వారందరూ కాంగ్రెస్‌తోనే చేతులు కలుపుతారు. అది ఆంధ్ర, తెలంగాణలైనా, గుజరాత్ అయినా..!! చాలా మంది మాజీ కమ్యూనిస్టులు, మాజీ నక్సల్స్ కాంగ్రెస్‌లో ఉన్నారన్నది బహిరంగ రహస్యం. వారి రాజకీయ ఆలోచనా విధానం ఇప్పటికీ మార్క్సిజంపైన, జాతీయవాద వ్యతిరేకత పైనే ఆధారపడి ఉన్నాయన్నదీ బహిరంగ సత్యం.

### లోకమత్ పరిష్కార్ - దీనదయాళ్ జీ మంత్రం

ఇలాంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు బిజెపి, జాతీయవాద శక్తులు తయారు కావలసిన అవసరం ఉంది. నిజానికి గుజరాత్‌లో ఇంత క్లిష్టమైన కుట్రలు జరుగుతున్నా బిజెపి విజయం సాధించగలిగింది. సీట్లు తగ్గినట్టు కనిపించినా బిజెపి గెలుపు మామూలు విజయం కాదు. ఇది కులతత్వ రాజకీయాలపై బిజెపి సాధించిన విజయం. గుజరాత్‌లోనే కాదు, మిగతా దేశంలోనూ కుల ప్రాంతీయ తత్వాలు మరింత పెచ్చరిల్లచేసే ప్రయత్నాలు జరుగుతాయి. కాబట్టి జాతీయవాద శక్తులు తమ సంస్థాగత పటిష్టతను పెంచాల్సిన అవసరం ఉంది. ప్రజలకు సైద్ధాంతిక అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉంది. ప్రజలను చైతన్య పరచేందుకు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ "లోకమత్ పరిష్కార్" అన్న ఆలోచనను ముందుకు తెచ్చారు. ప్రజలలో ఉన్న పొరబాటు అభిప్రాయాలు తప్పుడు అవగాహనలను తొలగించి, వారిని చైతన్యవంతులుగా చేయడం కూడా రాజకీయ పార్టీల బాధ్యత అని ఆయన



అన్నారు. దానిని ఆయన లోకమత్ పరిష్కార్ అన్నారు. అంటే ప్రజాభిప్రాయాన్ని సరిదిద్దడం. ఈ దృష్ట్యా అట్టడుగు స్థాయి నుంచి పార్టీ కార్యకర్తలు జనంతో మమేకమై, వారి అభిమానాన్ని చూరగొని, వారిలోని పొరబాటు అభిప్రాయాలను సరిదిద్దాలి. గుజరాత్‌లో అత్యంత కఠిన పరిస్థితులు ఉన్నా బిజెపి విజయం సాధించడానికి ఈ లోకమత్ పరిష్కార్ కారణం.

### సంస్థాగత పటిష్టతే కీలకం

నిజానికి గుజరాత్‌లో ఈ సారి బిజెపి విజయానికి అసలు కారణం సంఘటనాత్మక పటిష్టత. బూత్ స్థాయి వరకూ మాత్రమే కాదు. ఆఖరికి ఓటర్ల జాబితాలో పేజీ స్థాయి వరకూ పార్టీ కార్యకర్తలు పూర్తి దీక్షా దక్షతలతో పనిచేశారు. పన్నా ప్రముఖ్‌ల పేరిట ఒక్కో కార్యకర్త రెండు వందల మంది ఓటర్లతో నిత్య సంబంధాలు కలిగి పనిచేశాడు. ఫలితంగా బిజెపి అనుకూల ఓటర్లను సమీకరించడం. వారిని ఓటింగ్ రోజున బూత్‌లకు వెళ్లేలా చేయడంలో బిజెపి విజయం సాధించగలిగింది. దానివల్లే బిజెపి అత్యంత క్లిష్టమైన శత్రు వ్యూహాన్ని ఛేదించగలిగింది. కాబట్టి రాబోయే రోజుల్లో సంస్థాగత పటిష్టత, బూత్ కంటే దిగువ స్థాయిలో క్రియాశీలత, పట్టుదలతో ఓటర్లను చేరడం, వారికి జాతీయవాద సందేశాన్ని అందించడం చాలా ముఖ్యం.

ఇన్ని కుట్రలు పన్నినా గుజరాత్‌లో కాంగ్రెస్ ఓటమికి, బిజెపి విజయానికి ఒకే ఒక్క కారణం ఉంది. అది బిజెపి కార్యకర్త. కాంగ్రెస్ కూడికలు, తీసివేతల రాజకీయం చేసింది. కానీ ఓటర్లను పూర్తిగా ప్రభావితం చేయలేక పోయింది. బిజెపి జాతీయవాద రాజకీయాలు చేసింది. తన సర్వశక్తులను ఒడ్డి ఎన్నికల్లో విజయం సాధించగలిగింది.



రానున్న అన్ని ఎన్నికల్లోనూ సంస్థాగత పటిష్టత, కార్యకర్తల ఉద్యమశీలత, తాము కేవలం రాజకీయాలే కాదు, దేశానికి, జాతీయవాదానికి సేవ చేస్తున్నామన్న అవగాహన చాలా ముఖ్యం. గుజరాత్, హిమాచల్ ఎన్నికలు చెబుతున్న పాఠాలు ఇవే. అంకెలు, శాతాలు, సీట్లు, ఓట్లు ఈ లెక్కలు విశ్లేషకులు వేసుకుని, వివరణలు ఇచ్చుకుంటూ మరో అయిదేళ్లు గడిపేయవచ్చు. కానీ వాస్తవం ఏమిటంటే కార్యకర్తలు ఉద్యమశీలతతో పనిచేస్తే ఎంత క్లిష్ట పరిస్థితిలోనైనా విజయం సాధించవచ్చు. ■



# బిజెపి విజయోత్సవాలు

## స్ఫూర్తిదాయక ఫలితాలు



"గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం. 2019 సార్వత్రిక ఎన్నికల్లో, తెలంగాణ ఎన్నికలకు ఈ ఫలితాలు దిక్సూచిలా పనిచేస్తాయి. కాంగ్రెస్ ఎంత దుష్ప్రచారం చేసినా.. రాహుల్ గాంధీ కాలికి బలపం కట్టుకుని కట్టుకథలు చెప్పినా గుజరాత్ ప్రజలు ఆయన మాటల్ని నమ్మలేదు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీపై కాంగ్రెస్ పనిగట్టుకుని విష ప్రచారం చేసినా, పటేల్ సామాజిక వర్గాన్ని లోబర్చుకోవడానికి ఎంత మాయ చేసినా ప్రజలు నమ్మలేదు. అంతిమంగా అభివృద్ధి కార్యక్రమాలే బిజెపిని గెలిపించాయి.


రాహుల్ గాంధీ గుళ్లూ, గోపురాలు తిరిగినప్పటికీ ఎన్నికల్లో ప్రభావితం చూపలేకపోయాయి. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి విశ్వాసం లేదని ఈ ఎన్నికల ఫలితాలతో తేటతెల్లం అయ్యింది. మునుపటితో పోల్చితే గుజరాత్‌లో బిజెపి ఓటింగ్ శాతం పెరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ ముక్త్ భారత్ పిలుపును ప్రజలు సాకారం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా కమలం పార్టీ అధికారంలోకి వస్తుంది."

**–డా॥ కె.లక్ష్మన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు**





## నైతిక శక్తుల విజయం



"గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు నైతిక శక్తుల విజయం. ఈ ఫలితాలు 2019 ఎన్నికలకు దిక్సూచిలా పనిచేస్తాయి. ఎవరెన్ని అసత్య ప్రచారాలు చేసినా.. ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించి, బిజెపికి పట్టం కట్టడం సంతోషకరం. ఈ విజయం బడుగు, బలహీన వర్గాల విజయం."

**–బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి**





## పార్లమెంట్ ఎన్నికలకు దిక్సూచి




"గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాల ప్రభావం 2019 ఎన్నికల్లో స్పష్టంగా ఉంటుంది. ఈ ఫలితాలు పార్లమెంటు ఎన్నికలకు సైతం దిక్సూచిలా పనిచేస్తాయి. కుల రాజకీయాలను గుజరాత్ ప్రజలు తిరస్కరించారు. కాంగ్రెస్ ఎంత దిగజారుడు రాజకీయాలు చేసినా ప్రజలు నమ్మలేదు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధ్యక్షుడైన సందర్భంగా హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ పాలనను బిజెపికి బదిలీ చేశారు."

**జి.కిషన్ రెడ్డి, బిజెపి శాసనసభ పక్షనేత**





## మరిన్ని సంస్కరణలకు సిద్ధం




"ప్రభుత్వాలు తప్పుడు పనుల్లో మునిగిపోయి, అభివృద్ధిని ప్రాథమిక సూత్రంగా స్వీకరించకపోతే అయిదేళ్ల తర్వాత ప్రజలు ఇంటికి పంపుతారని హిమాచల్‌ప్రదేశ్ ఎన్నికలు నిరూపించాయి. గుజరాత్ ఎన్నికలు బిజెపి చరిత్రలో అపూర్వమైనవి. 1989 నుంచి ఇప్పటివరకూ గుజరాత్‌లో 12 ఎన్నికలు జరిగితే అన్నింటిలోనూ గెలిచాం.

2014 మేలో లోక్‌సభ ఎన్నికల తర్వాత దేశంలో అభివృద్ధి వాతావరణం నెలకొంది. స్పష్టమైన నిర్ణయాలు తీసుకొనే శక్తి ఈ ప్రభుత్వానికుంది. మా విధానాల్లో తేడా లేదు... నియమాల్లో అస్పష్టత లేదు. సంయుక్త నాయకత్వంలో దేశం ముందుకెళ్తోంది. 30 ఏళ్లకు ముందు గుజరాత్‌లో కులపేరుతో విషం చిమ్మారు. దాన్ని తుడిచిపెట్టడానికి నాలాంటి లక్షలాది మంది కార్యకర్తలు శ్రమించారు. మళ్లీ ఇప్పుడు కొందరు అధికార దాహంతో గత కొన్ని నెలలుగా అదే విషబీజాలు నాటే ప్రయత్నం చేసినా ప్రజలు దాన్ని విఫలం చేశారు.

ఉత్తరప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నప్పుడు జీఎస్టీ కారణంగా పట్టణ ప్రాంతాల్లో బిజెపి ఖతం అవుతుందని ప్రచారం చేశారు. గుజరాత్ ఎన్నికల ముందూ ఇదే రకమైన ప్రచారం జరిగింది. కానీ అన్ని ఎన్నికల్లో బిజెపి గెలిచింది. మహారాష్ట్రలోనూ జీఎస్టీ తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి అద్భుత విజయం లభించింది. అందుకే మేధావులకు ఓ మాట చెప్పదలుచుకున్నా... ఇక్కడ కూర్చొని సామాన్యుడిని అంచనా వేయొద్దు. ఈ దేశం సంస్కరణలకు సిద్ధమైంది. పనిచేసేవారికి, ప్రతిదీ సానుకూలంగా ఆలోచించి ఫలితాలు చూపేవారికే ప్రజలు పట్టం కడతారని ఈ ఎన్నికలు నిరూపించాయి."

**– నరేంద్రమోదీ, భారత ప్రధానమంత్రి**

## కులరాజకీయాలపై గెలుపు



"ప్రధాని పనితీరు, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పేదల అనుకూల విధానాలు విజయాన్ని సాధించి పెట్టాయి. వంశపారంపర్య, కుల రాజకీయాలపై సాధించిన గెలుపిది. మోదీ ప్రధాని అయిన తర్వాత నుంచి కులం, వంశపారంపర్య, ఓటుబ్యాంకు రాజకీయాల నుంచి జాతికి విముక్తి కల్పించడానికి యత్నించారు. గుజరాత్‌లో 1990 నుంచి ఆ తర్వాత జరిగిన ప్రతి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపి గెలుస్తూనే వస్తోంది. ఓట్ల విషయానికి వస్తే గత ఎన్నికల్లో 47.85 శాతం వస్తే ఇప్పుడు ఆ సంఖ్య 49.10 శాతానికి పెరిగింది. కాంగ్రెస్ ఎంత దుష్ప్రచారం చేసినా మాకు 1.25 శాతం ఓటు బ్యాంకు పెరిగింది. వారికంటే 8 శాతం ఓట్లు ఎక్కువగా వచ్చాయి. గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ కులవాదంతో ప్రచారం నడిపించింది. కాంగ్రెస్ ముఖ్య నాయకులంతా ఓడిపోయారు.

హిమాచల్‌లో మాకు 2012 కంటే 10 శాతం ఓటుబ్యాంకు పెరిగింది. 2014 ముందు అయిదు రాష్ట్రాల్లో బిజెపి, ఒకచోట సంకీర్ణ ప్రభుత్వం ఉంటే ఇప్పుడు 14 బిజెపి ప్రభుత్వాలు, అయిదు మిత్రపక్షాల ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. రైతులు, పేదలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మహిళల అభ్యున్నతి కోసం 106కి పైగా కేంద్ర పథకాలు కిందిస్థాయి వరకు వెళ్లడంతో ప్రజల మద్దతు విపరీతంగా లభించింది. ముందుముందు జరగనున్న త్రిపుర, మేఘాలయ, మిజోరం, కర్ణాటక ఎన్నికల్లోనూ కచ్చితంగా గెలుస్తాం. మోదీ నేతృత్వంలో 2019 ఎన్నికలకు వెళ్లడానికి ముందు మరోసారి ప్రజాబలాన్ని నిరూపించుకుంటాం. ఒక్కమాటలో చెప్పాలంటే... 2019 ఎన్నికల్లో మా విజయం ఖాయం అయిపోయింది."

**–అమిత్ షా, బిజెపి జాతీయాధ్యక్షుడు**



ప్రతి హిందువూ హిందూ దేశ చరిత్ర చదివి తీరాలి. – మహాత్మాగాంధీ

భావ పరివర్తన చాలదు, హృదయ పరివర్తన కావాలి. – శ్రీ దత్తోపంత్ ఠెంగ్డే

ఏకాత్మత

# కలిసి జీవించడంతోనే జాతి ఉద్భవించదు!

● శివరాం

వ్యక్తిగా మనం భావించిన మనిషి వ్యక్తిత్వంలో విభిన్న పార్శ్వాలు, విభిన్న స్థాయిల అవసరాలు ఉన్నాయి. సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కొరకు క్రమానుగతంగా అయినా, అన్నిస్థాయిల్లో అవసరాలను ఏక కాలంలో తీర్చడానికి ప్రత్యేక తరహా ప్రయత్నాలు అవసరం. వీటి పరిగణన కూడా జరిగింది. కాని మనిషి అస్తిత్వం కేవలం వ్యక్తి మాత్రంగానే లేదు. దేహము, మనస్సు, బుద్ధి, ఆత్మలతో కూడిన మనిషి “నేను” అనే ఏకవచనానికి పరిమితుడై కాక “మనం” అనే బహువచనంతో విడదీయరాని సంబంధం కలిగి ఉన్నాడు. కనుక సమూహం లేక సమాజం గురించి కూడా మనం ఆలోచించి తీరాలి. మనుషుల సమూహమే సమాజమని సర్వ సాధారణ సత్యం. కాని సమాజం అనేది ఎలా ఏర్పడింది? తత్త్వవేత్తలు చాలా ఆలోచన లందించారు. వ్యక్తుల సమూహం కుదుర్చు కున్న ఒప్పందం వల్ల “సమాజం” ఏర్పడింది అనేది పాశ్చాత్యుల భావన. అదే వారి సమాజ రాజకీయ నిర్మాణాలకు ఆధార భూతమైంది. దీన్ని (సోషల్ కాంట్రాక్ట్ థియరీ) “సామాజిక ఒప్పంద సిద్ధాంతం” అంటారు.దీన్లో వ్యక్తికి అధిక ప్రాధాన్యతనిచ్చారు.ఇహ సమాజాన్ని వ్యక్తి రూపొందించి నట్లయితే అవశేష అధికారాలు వ్యక్తివా, లేక సమాజానివా? వ్యక్తికి సమాజాన్ని మార్చే అధికారం ఉన్నదా? సమాజం వివిధ నియమాలు రూపొందించి వాటికి విధేయుడు కావాలని వ్యక్తిని ఆదేశించ వచ్చా? లేక వ్యక్తి ఇలాంటి ప్రశ్నలకు అతీతుడా?పాశ్చాత్యుల ఆలోచనల్లో తేడాలు ఇలాంటి సందేహాలు, ప్రశ్నల్లో మాత్రమే.

## వ్యక్తా, సమాజమా

ఈ ప్రశ్నమీద పశ్చిమంలో ఒక వివాదం ఉంది.సమాజమే సర్వోన్నతం అని కొందరు అనడంతో విభేదం తలెత్తింది. అసలు నిజం ఏమిటంటే సమాజాన్ని వ్యక్తులు పుట్టించారు అనడమే ప్రాథమికంగా తప్పు. కొంతమంది వ్యక్తుల కలయికే సమాజం అనేది సత్యమే అయినా వాళ్ళు దాన్ని తయారు చేయరు, అలానే కొద్ది మంది ఒక చోట చేరినంతనే



సమాజం ఏర్పడదు. మన దృష్టిలో సమాజం స్వయంభువు. వ్యక్తి మాదిరి గానే సమాజం కూడా జీవ మార్గంలో ఉద్భవిస్తుంది. ప్రజలు సమాజాన్ని ఉత్పత్తి చేయరు. అది ఒక క్లబ్బు లాంటిదో, వాణిజ్య సంస్థలాంటిదో లేక ఒక సహకార సంఘం లాంటిదో కాదు. వాస్తవానికి సమాజం వ్యక్తి లాగ తనదైన “స్వ”, స్వంత జీవనం కలిగిన ఒక సార్వభౌమ సంస్థ. ఒక సజీవ సంస్థ.

సమాజం రాజీ ఒప్పందాలతో ఏర్పడిన సంస్థ అనే భావాన్ని మనం ఆమోదించలేదు. సమాజానికి తనదైన స్వంత జీవనం ఉంది. దానికి కూడా శరీరము, మనసు, బుద్ధి, ఆత్మ ఉన్నాయి. కొందరు పాశ్చాత్య మనస్తత్వ శాస్త్రవేత్తలు ఈ సత్యాన్ని అంగీకరించడం ఆరంభించారు. మనస్తత్వ శాస్త్రంలో సమూహ మనస్సు పేరిట మగ్డొగల్ నూతన శాఖను తెరిచారు. సమూహానికి తన స్వంత మనస్సు, మనస్తత్వం, స్వంత ఆలోచన, క్రియా విధానాలు ఉంటాయని ఆయన అంగీక రించారు. సమూహానికి తనభావాలు కూడా ఉంటాయి. ఇవి వ్యక్తిభావాల మాదిరే ఉండవు. గణితంలో వ్యక్తుల సంఖ్యను కూడినట్లు సమూహ భావాలను కూడలేం. సమూహ బలం కూడా మొత్తం వ్యక్తుల బలం కూడితే వచ్చేది కాదు. సమూహంయొక్క తెలివి, భావోద్వేగాలు, శక్తి ప్రాథమికంగా వ్యక్తి వాటికంటే భిన్నమైనవి.

అందువల్లనే వ్యక్తిగా దుర్బలుడైనా సమాజంలో ఒకోసారి వీరుడు కావడాన్ని చూస్తుంటాం. ఒకోసారి వ్యక్తిగా తను అమర్యాదను భరించడానికి సిద్ధపడవచ్చు కానీ, తనసమాజా నికి జరిగే అవమానాన్ని అతను సహించలేక పోవచ్చు. ఒక వ్యక్తి తనను దూషిస్తే క్షమించ గలగొచ్చు, మర్చిపోగలగొచ్చు. కాని అదే మనిషి తన సమాజాన్ని నిందిస్తే సహనం కోల్పోవచ్చు.

వ్యక్తిగత జీవితంలో గొప్ప గుణవంతు డైన వ్యక్తి సామాజిక జీవితంలో అయోగ్యుడై ఉండడానికి అవకాశం ఉంది. అదే విధంగా ఒక వ్యక్తి సమాజంలో మంచిగా ఉండొచ్చు కానీ వ్యక్తిగత జీవితంలో అలా ఉండక పోవచ్చు. ఇది చాలా ముఖ్య విషయం. ఇరవై సంవత్సరాల క్రితంతో పోలిస్తేఈనాటి సగటు భారతీయ యువ విద్యార్థి ఏ రకంగా చూసినా సాధువు, దుర్బలుడు. కాని అలాంటి విద్యార్థులే ఒక సంఖ్యలో జతగూడితే పరిస్థితి కష్టతర మౌతుంది.వాళ్ళప్పుడు అన్నిరకాల బాధ్యతా రహిత చర్యలకు పాల్పడతారు. అలా ఒక్క విద్యార్థి క్రమశిక్షణా యుతుడుగా కనిపిస్తాడు కాని విద్యార్థుల సమూహం అయితే క్రమ శిక్షణా రహితులై పోతారు. ఈ మార్పు ఎందుకు వస్తున్నదో మనం ఆలో చించాలి. వ్యక్తి మనస్తత్వానికి భిన్నమైన దీన్ని మూక మనస్తత్వం అంటారు. మనస్సుకు సంబంధించి ఇదో చిన్న అంశం. మనుషుల సమూహం కొద్దికాలం కోసం కలిస్తే ఆ సమూహంలో ఏర్పడే మనస్తత్వాన్ని మూక మనస్తత్వం అంటారు. కాని సమాజము, సామాజిక మనస్తత్వము మరింత దీర్ఘకాలంలో పరిణమిస్తుంది. ఒక ప్రజా సమూహం చారిత్రిక సాంప్రదాయంతో దీర్ఘకాలం కలిసి జీవిస్తూ, పరస్పర సంబం ధాలను కొనసాగిస్తే వాళ్ళు ఒకే రకంగా ఆలోచించడం ప్రారంభిస్తారని, ఒకే రకం ఆచారాలుంటాయనే వాదం ఉంది. కలిసి ఉండటం వల్ల కొంత ఏకరూపత ఏర్పడుతుంది అనేది నిజం. ఒకే ఉద్దేశ్యం కలిగిన ఇద్దరు వ్యక్తుల మధ్య స్నేహం ఏర్పడుతుంది. ఐనప్పటికీ కలిసి జీవించినంత మాత్రాన్నే సమాజం, జాతి ఉద్భవించవు.■

స్ఫూర్తి

# విశిష్ట పార్లమెంటేరియన్

**(డిసెంబర్ 25న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జన్మదినం పురస్కరించుకొని అటల్ బిహారీ వాజ్‌పేయి: ఏ కన్‌స్ట్రక్టివ్ పార్లమెంటేరియన్ పుస్తకంలోని ముందుమాట ఆధారంగా పాఠకుల కోసం..)**



లాల్‌కృష్ణ అద్వానీ
బిజెపి అగ్రనేత


నా యాభై ఏళ్లకుపైబడిన రాజకీయ జీవితంలో, నేను రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుంచి నిరంతరం నాకు అతి సన్నిహితంగా మెలిగిన వ్యక్తి ఎవరంటే నిస్సందేహంగా అది అటల్ బిహారీ వాజపేయి మాత్రమే. నిస్సంకోచంగా ఆయన నాయకత్వాన్ని అంగీకరించాను. ఇద్దరు రాజకీయ నాయకులు సుదీర్ఘ కాలం పాటు ఒకే పార్టీలో కలిసి పనిచేయడం చాలా అరుదు. స్వతంత్ర భారత రాజకీయ చరిత్రలో ఇలాంటి సంఘటన మరొకటి లేదని, అంత స్ఫూర్తిదాయకంగా పని చేసిన వారు ఎవరూ లేరని పరిశీలకులు అంటూ ఉంటారు. అటల్ జీతో సుధీర్ఘ సాహచర్యం నాకు గర్వకారణం. దాన్ని నా రాజకీయ జీవితంలో పెన్నిధిగా భావిస్తాను.



పరస్పర విశ్వాసం, గౌరవం, నిబద్ధత, పరిపూర్ణ అనుబంధం ఉంటేనే కాని రాజకీయాల్లో ఇది సాధ్యం కాదన్నది నా అనుభవం. ఉమ్మడి లక్ష్యాలకు కట్టుబడి ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఉన్నతాశయం కోసం కొంతమంది చిన్న అంశాలకు విలువనివ్వరు. వ్యక్తిగత విభేదాలను పక్కకు పెడుతారు. "అటల్‌జీతో 50 ఏళ్లకు పైగా మీ సాహచర్యం ఎలా సాధ్యమైంది? ఆయనతో మీకెన్నడు విభేదాలు, సమస్యలు రాలేదా?" అని అడుగుతూ ఉంటారు. ఈ ప్రశ్నలో వారి సందేహమేమిటో నాకు అర్థమవుతుంది. కాని అటల్‌జీతో నాకున్న సంబధాలలో ఎన్నడూ పరస్పర పోటీ, జగడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాలేదని నేను నిజాయితీగా చెప్తున్నాను. మా మధ్య భేదాభిప్రాయాలు లేవని అనడం లేదు. కొన్ని సందర్భాలలో మా అభిప్రాయాలు విరుద్ధంగా ఉండేవి. మా వ్యక్తిత్వాలు భిన్నమైనవి కనక వ్యక్తులను, సంఘటనలను, సమస్యలను అంచనా వేయడంలో చాలా సందర్భాలలో భిన్నాభిప్రాయాలు ఉండేవి. ఇది అంతర్గత ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉన్న ఏ సంస్థలోనైనా సహజమే. మా మధ్య సన్నిహిత సంబంధం ఉండడానికి మూడు కారణాలు ఉన్నాయి. మాకిద్దరికీ ముందు జనసంఘ్, తర్వాత బిజెపి సిద్ధాంతం, ఆదర్శాల మీద అచంచల విశ్వాసం ఉండేది. దేశం ముందు, పార్టీ తర్వాత అనుకునేవాళ్లం. వ్యక్తి గురించి ఆలోచన చిట్టచివరిది. పరస్పర నమ్మకం, గౌరవానికి ఎన్నడూ భంగం కలగనీయలేదు.


మూడో కారణం కూడా ఉంది. నేను ఎప్పుడూ అటల్‌జీ నా కన్నా సీనియర్ నాయకుడని, నాకు నాయకుడని అంగీకరించేవాడిని. మాకు సాహచర్యం ఏర్పడిన తొలి నాళ్ల నుంచీ పార్టీ విషయాలలో, రాజకీయ అంశాలలో అటల్‌జీ ఏం చెప్తే అది ఒప్పుకునేవాడిని. నా అభిప్రాయాలు ఏమిటో కచ్చితంగా చెప్పేవాడిని. కాని అటల్‌జీకి కావాల్సిందేమిటో గ్రహించిన వెంటనే ఆయన అభిప్రాయాన్ని గౌరవించేవాడిని. నా వైఖరి ఎలా ఉంటుందో అందరికీ తెలుసు. నేను ఎన్నడూ అటల్‌జీ నిర్ణయాలను వ్యతిరేకించను అన్న అసంతృప్తి కొన్ని సందర్భాలలో పార్టీ నాయకులు, ఆరెస్సెస్ నాయకుల్లో కనిపించేది. కాని పార్టీ వ్యవహారాలలో అటల్‌జీదే తుది నిర్ణయం అన్నది నా గట్టి నమ్మకం. ఆ తర్వాత ప్రభుత్వ వ్యవహారాలలో కూడా నాది ఇదే ధోరణి. ఏకతాటి మీద నడవాలి అన్న దానికి ద్వంద్వ నాయకత్వం, ఉమ్మడి నాయకత్వం ప్రత్యామ్నాయాలు కావు. "కుటుంబ పెద్ద లేకపోతే ఏ కుటుంబమూ నిలవలేదు. ఆ కుటుంబ పెద్ద నిర్ణయాన్ని అందరూ అంగీకరించాల్సిందే. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ తర్వాత అటల్‌జీనే నా కుటుంబ పెద్ద" అని నా సహచరులకు చెప్పేవాడిని. అటల్జీ నా అభిప్రాయాన్ని మన్నించే వారు. నాకు మరో అభిప్రాయం ఉందని ఆయన అనుకున్నప్పుడు దానితో ఆయనకు పెద్దగా అభ్యంతరం లేనప్పుడు "అద్వానీజీ చెప్తున్నది నిజమే" అనేవారు. ఆ తర్వాత ఆ అంశం మీద ఒక నిర్ణయానికి వచ్చే వాళ్లం. ఎన్డీఏ అధికారంలో ఉన్న ఆరేళ్ల కాలంలో అటల్-అద్వానీ మధ్య విబేధాలు లేవు అన్న అంశంపై మీడియాలో, రాజకీయ వర్గాలలో నరదాగా మాట్లాడుకునేవారు. ఈ ఊహాగానాలను అటల్‌జీ చాలా సందర్భాలలో తోసిపుచ్చారు. పార్లమెంటులోనూ, వెలుపల మా మధ్య విభేదాలు లేవని నిర్ద్వంద్వంగా నిరాకరించారు. "హోం మంత్రి అద్వానీతో మీ సంబంధాలు ఎలా ఉన్నాయి? బిజెపి భిన్న దిశల్లో వెళ్తోందా?" అని ఇండియాటుడే పత్రిక అటల్‌జీని ఒక ఇంటర్వ్యూలో అడిగింది. ఆయన నిర్మోహమాటంగా సమాధానం చెప్తూ "నేను ప్రతి రోజూ అద్వానీతో మాట్లాడతాను. మేం ప్రతి రోజూ సంప్రదించుకుంటాం. అయినా మీరు అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డులాగా అవే ఊహాగానాలు చేస్తూనే ఉంటారు. మా మధ్య సమస్యలేమీ లేవని మరోసారి చెప్తున్నాను. ఉంటే నేనే చెప్తాను" అన్నారు. ఆరు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో ఆయన అభిప్రాయాలు మాత్రమే కాకుండా ఆయన హాస్య చతురత, తక్షణం స్పందించే గుణం, రాజకీయ దూరదృష్టి, వ్యూహం మమ్మల్నే కాక




## మదన్‌మోహన్ మాలవీయ:
# మహోన్నత విద్యావేత్త

**డిసెంబర్ 25న పండిట్ మదన్‌మోహన్ మాలవీయ జయంతి సందర్భంగా పాఠకుల కోసం..**

పండిట్ మదన్‌మోహన్ మాలవీయ 1861 డిసెంబర్ 25న ప్రయాగలో జన్మించారు. ఆయనకు ఆరుగురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు. ఆయన తాత పండిట్ ప్రేంధర్, తండ్రి పండిట్ బైజ్‌నాథ్ సంస్కృత పండితులు. పండిట్ బైజ్‌నాథ్ భాగవతంలోని కథలను హృద్యంగా చెప్పేవారు. మొదట సంస్కృతం అభ్యసించిన తర్వాత ఇంగ్లీషు చదువు కోసం మాలవీయ సరస్వతి పాఠశాలలో చేరారు. 1884లో ఆయన ముయిర్ సెంట్రల్ కళాశాల నుంచి బీఏ పూర్తి చేశారు. మిరాజ్‌పూర్‌కు చెందిన కుమారీ దేవితో 1878లో ఆయనకు వివాహమైంది. పరిస్థితుల ప్రభావం వల్ల 1884లో ఆయన ప్రభుత్వ పాఠశాలలో నెలకు 40 రూపాయల వేతనంతో ఉపాధ్యాయుడిగా చేరారు. ఆ తర్వాత 1889 నుంచి మళ్లీ చదువు మొదలుపెట్టి 1891లో న్యాయశాస్త్ర పట్టా పుచ్చుకున్నారు. 1891లో జిల్లా కోర్టులో 1893 నుంచి హైకోర్టులో న్యాయవాదిగా వ్యవహరించారు. న్యాయవాదిగా ఆయనకు చాలా మంచి పేరు ఉండేది. 50వ ఏట ఆ వృత్తికి స్వస్తి పలికారు. 1913 నుంచి దేశ సేవకు అంకితమయ్యారు. "మాలవీయ వేలాది రూపాయలు సంపాదించే వారు. ఆయన జీవితం విలాసవంతమైంది. సంపన్నమైంది. కాని దేశ మాత పిలుపునందుకుని ఆ సుఖాలన్నీ త్యజించి పేదవాడిగా బతికారు" అని గోపాలకృష్ణ గోఖలే వ్యాఖ్యానించారు. 1887-1889 మధ్య ఆయన హిందుస్థాన్ అనే హిందీ పత్రిక సంపాదకుడిగా ఉన్నారు. 1889 నుంచి ఇండియన్ ఒపీనియన్ అనే ఇంగ్లీషు పత్రిక సంపాదకులుగా ఉన్నారు. ఆ తర్వాత



అభ్యుదయ అనే హిందీ వారపత్రిక ప్రారంభించారు. 1907 నుంచి 1909 వరకు ఆ పత్రికకు సంపాదకత్వం వహించారు. మోతీలాల్ నెహ్రూ సహాయంతో లీడర్ అనే ఇంగ్లీషు పత్రిక ప్రారంభించారు. 1908లో బ్రిటిష్ ప్రభుత్వం పత్రికా చట్టం, వార్తా పత్రిక చట్టం తీసుకురావడానికి ప్రయత్నించినప్పుడు మాలవీయ వ్యతిరేకించారు. ఈ చట్టాన్ని వ్యతిరేకంగా అలహాబాద్‌లో సమావేశం ఏర్పాటు చేశారు.

1910లో హిందీ పత్రిక మర్యాద ప్రారంభించారు. 1924లో హిందుస్థాన్ టైమ్స్ పత్రిక బాధ్యతలు చేపట్టారు. 1933లో మతం, ధర్మం మొదలైన అంశాలకు ప్రాధాన్యం ఇచ్చే సనతన ధర్మ అన్న పత్రిక ప్రారంభించారు. మాలవీయకు హిందూ ధర్మంపై మంచి అవగాహన ఉండేది. సరైన వైఖరి, సవ్యమైన ఆలోచన, తగిన వ్యక్తీకరణ, సముచిత కార్యాచరణ అన్ని రంగాలలోనూ ఉండాలని భావించే వారు. 1886లో కాంగ్రెస్ రెండవ మహాసభలో సంచలన ప్రసంగంతో రాజకీయాల్లో ప్రవేశించారు.

ఆయన కాంగ్రెస్‌లో దాదాపు 50 ఏళ్ల పాటు పనిచేసి 50 మంది కాంగ్రెస్ అధ్యక్షులతో కలిసి పని చేశారు. నాలుగు సార్లు కాంగ్రెస్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. చిన్న నాటే విద్య ప్రాధాన్యాన్ని గుర్తించారు. 1903లో అలహాబాద్‌లో మెక్‌డొనాల్డ్ హిందూ బోర్డింగ్ స్కూల్ ప్రారంభించారు. అందులో 230 మంది విద్యార్థులు ఉండేవారు. దీని కోసం ప్రజల దగ్గరి నుంచి రూ.1.3 లక్షలు సేకరించారు. ఇదే బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు దారి తీసింది. 1900 సంవత్సరంలో వచ్చిన ఈ ఆలోచన 1916లో కార్యరూపం దాల్చింది .మాలవీయ సమస్యలను కూలంకశంగా విశ్లేషించి తగిన పరిష్కారాలు కనుగొనేవారు. పని చేసే బృందానికి ప్రేరణ కలిగించే వారు. ప్రజా ప్రయోజనం కోసం భారీ ఎత్తున విరాళాలు సేకరించారు.

స్కౌట్ వ్యవస్థను ఏర్పాటు చేసిన వారిలో మాలవీయ అగ్రగామి. 1924 నుంచి 1946 వరకు హిందుస్థాన్ టైమ్స్ పత్రికకు అధ్యక్షుడిగా ఉన్నారు. 1936లో హిందుస్థాన్ దైనిక్ అనే హిందీ పత్రిక ప్రారంభించారు. 84వ ఏట 1946 నవంబర్ 12న మాలవీయ తనువు చాలించారు. ఆయన మరణానంతరం 2014 డిసెంబర్ 24న మోదీ ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో గౌరవించింది.


**-జనసందేశ్ ప్రతినిధి**

---

అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేశాయి. అందుకే ఆయనను అన్ని పార్టీలు అభిమానించేవి. ఆయన అద్భుత వాక్పటిమ, వక్తృత్వం పార్లమెంటులోనే కాకుండా ప్రతి వేదిక మీద అందరినీ ఆకర్షించాయి. ఆయన కంచు కంఠం ఇప్పటికీ పార్లమెంటులో ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది. సమాజంలోని అట్టడుగు వర్గాల వాణి వినిపించడానికి అటల్‌జీ ఎన్నడూ వెనుకాడ లేదు. సామాన్యుడి సంక్షేమం కోసం పార్లమెంటులో అనేక బిల్లులు ప్రతిపాదించారు.

2011 అక్టోబర్ 11న జన చైతన్య యాత్ర ప్రారంభానికి ముందురోజు అటల్‌జీ ఆశీర్వాదం తీసుకోవడానికి ఆయన దగ్గరకు వెళ్లాను. నేను చేసిన అన్ని యాత్రలలోనూ అటల్‌జీ చురుకుగా పాల్గొనే వారు. కాని అనారోగ్యం కారణంగా ఆయన ఈ యాత్రలో భాగస్వామి కాలేక పోయారు. కాని ఆయన మద్దతు, ఆశీర్వాదం వల్ల ఈ యాత్రకు దేశవ్యాప్తంగా ప్రజల నుంచి విశేష మద్దతు వచ్చింది. అటల్‌జీ దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షిస్తున్నాను. ■

విశ్లేషణ



# కేరళ, త్రిపురల్లో కమ్యూనిస్టుల రక్త క్రీడ

• కె.ఎస్.రావు

రాజకీయ పోరాటాలు సిద్ధాంతాల ఆధారంగా జరగాలి. రాజకీయ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రజా తీర్పు శిరోధార్యం కావాలి. కానీ కమ్యూనిస్టులు అసహనానికి మారుపేరుగా నిలుస్తున్నారు. తమ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం కన్నా భయోత్పాతాలతో తమ ప్రత్యర్థులను బెదిరించడం, చంపేయడం ఒక్కటే వారికి తెలుసు. అందుకే కేరళ, త్రిపుర ఎక్కడ తాము అధికారంలో ఉన్నా సైద్ధాంతిక ప్రత్యర్థుల హత్యలను నిరాఘాటంగా, నిస్సిగ్గుగా కొనసాగిస్తున్నారు.

కేరళలో ఇటీవలే వామపక్ష హింసాకాండకు వ్యతిరేకంగా బిజెపి నాయకత్వంలో జనరక్షా యాత్ర పేరిట భారీ ఉద్యమం జరిగింది. బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా స్వయంగా దీనిని ప్రారంభించారు. కేరళ ఉత్తరాగ్రం నుంచి దక్షిణాగ్రం వరకూ ఈ యాత్ర సాగింది. ఊరూరా బహిరంగ సభలు జరిగాయి. దేశమంతటా వివిధ ప్రదేశాల్లో జాతీయవాదులు జెండా చేతపూని ఉద్యమాలు చేశారు. దీనితో దేశమంతటా కేరళ కమ్యూనిస్టుల రక్త పిపాస గురించి తెలిసింది. సభ్యసమాజం ఈ హింసా రాజకీయాలను తీవ్రంగా గర్హించింది.

అయినా నెత్తురు మరిగిన కమ్యూనిస్టు జంతువు కోరలు చాస్తూనే ఉంది. కేరళలో నవంబర్ 25న త్రిశూర్ జిల్లా కొడుంగల్లూర్ గ్రామంలో బిజెపి కార్యకర్త చక్కంపత్ సతీశన్‌ను కమ్యూనిస్టులు కర్కోటకంగా చంపేశారు. గ్రామంలో దాదాపు పాతిక మంది కమ్యూనిస్టులు జినీశ్, సుజీత్, సుబీన్ అనే ముగ్గురు బిజెపి కార్యకర్తలపై దాడి చేస్తూండగా సతీశన్ వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించాడు. ఇటీవలే సీపీఎం విడిచి బిజెపిలో చేరిన సతీశన్‌ను చూడగానే కమ్యూనిస్టుల్లోని రక్తదాహం ఒక్కసారిగా పెల్లుబికింది. సతీశన్ తలపై బాగా కొట్టారు. దీనితో ఆయన చికిత్స పొందుతూ ఆ మరుసటి రోజు ఆస్పత్రిలో మరణించారు.

కమ్యూనిస్టుల రక్త క్రీడకు మరో జాతీయవాది బలైపోయాడు. కిరాతక కమ్యూనిస్టుల కర్కోటక పాలనలో మరో జాతీయవాది ప్రాణం అనంత వాయువుల్లో కలిసిపోయింది. అధికారంలో ఉన్నా తమను వీడి తమ కార్యకర్తలు ఎందుకు బిజెపిలో చేరుతున్నారన్న ఆత్మ పరిశీలన చేసుకోవడానికి బదులు కమ్యూనిస్టులు కొత్తగా బిజెపి, ఆరెస్సెస్‌లో చేరిన వారిని హతమార్చడానికి పూనుకుంటున్నారు. కేరళ కమ్యూనిస్టుల ఏలుబడిలో చనిపోయిన బిజెపి, ఆరెస్సెస్ కార్యకర్తల్లో ఎక్కువ మంది మాజీ కమ్యూనిస్టులే. అంతేకాదు చనిపోయిన వారిలో ఎక్కువ మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద కార్యకర్తలే. కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చిన తరువాత ఈ దాడులు మరింత పెరిగాయి.

**ఇప్పుడు కమ్యూనిస్టులు మిగిలింది కేరళ, త్రిపురల్లోనే. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ఆ పార్టీ అవసాన దశలో ఉంది. నిజానికి తమ సిద్ధాంతాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్లడం ద్వారా, ప్రజా వేదికలపై అర్థవంతమైన చర్చల ద్వారా వారు తమ పట్టు పెంచుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ అయినా చేయాల్సింది ఇదే. కానీ హత్యలు, భయోత్పాతాలు సృష్టించడం, రక్తాలు పారించడం ద్వారా రాజకీయ సిద్ధాంతాలను ఏనాడూ వ్యాపింపచేయలేం.**

మరోవైపు కమ్యూనిస్టు హింస కరాళ నృత్యం చేస్తున్న కన్నూర్ జిల్లాలోని పానూర్ గ్రామంలో కున్నుమ్మల్ శ్యామ్ జిత్ అనే మరో బిజెపి కార్యకర్తలను కమ్యూనిస్టులు పొట్టన బెట్టుకున్నారు. ఆయనపై, ఆయన సహచర కార్యకర్తలపై కమ్యూనిస్టు గూండాలు బాంబు దాడులు చేశారు. ఈ దాడిలో శ్యామ్ జిత్ అక్కడికక్కడే మరణించగా, ఆయన సహచరులు సజీశ్, ప్రాజేశ్, కున్నుమ్మల్ వినోద్‌లు కూడా తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వినోద్‌ను ఆస్పత్రిలో చేర్పించే ప్రయత్నం చేస్తూండగానే శ్యామ్ జీత్‌పై దాడి జరిగింది.

కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న ఇంకో రాష్ట్రం త్రిపుర. అక్కడ కూడా కమ్యూనిస్టు కిరాతకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. బిజెపి కార్యకర్త సునీల్ దేబ్‌ను డిసెంబర్ 16న కమ్యూనిస్టు గూండాలు హత్య చేశారు. సునీల్ దేబ్ రెండు కాళ్లలోని రక్త నాళాలను కిరాతకులు తెగకోశారు. ఫలితంగా తీవ్ర రక్తస్రావంతో ఆయన మరణించారు. ఈ సంఘటన కాంచన్‌పూర్‌లోని శ్రీరామ్‌పూర్ వద్ద జరిగింది. త్రిపురలో ఈ సంవత్సరం బిజెపి కార్యకర్తలపై జరిగిన ప్రాణాంతక దాడుల్లో ఇది ఆరోది. ఇంతకుముందు అయిదుగురు బిజెపి కార్యకర్తలను కమ్యూనిస్టులు పొట్టన బెట్టుకున్నారు.

నవంబర్ 30న గౌరహరి మాల్సమ్ అనే కార్యకర్తను అథారాభోలా ప్రాంతంలో సీపీఎం గూండాలు అంతం చేశారు. మాల్సమ్ బిజెపి మండల స్థాయి కార్యకర్త. జూలై నెలలో ధలాల్ జిల్లాలో నిశికాంత చక్మా అనే బిజెపి కార్యకర్తను కమ్యూనిస్టులు పొట్టన బెట్టుకున్నారు. నిశికాంత చైలెంగ్టా ప్రాంతంలో ప్రముఖ కార్యకర్త. ఈ దాడిలో మరో ఇద్దరు బిజెపి కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఫిబ్రవరి నెలలో చాన్ మోహన్ త్రిపుర అనే గిరిజన కార్యకర్తను కమ్యూనిస్టులు హత్య చేశారు. త్రిపురలోనూ హత్యకు గురవుతున్న వారు ఎక్కువగా పేద కుటుంబాలకు చెందినవారు. గిరిజనులు.

ఇప్పుడు కమ్యూనిస్టులు మిగిలింది కేరళ, త్రిపురల్లోనే. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ఆ పార్టీ అవసాన దశలో ఉంది. నిజానికి తమ సిద్ధాంతాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్లడం ద్వారా, ప్రజా వేదికలపై అర్థవంతమైన చర్చల ద్వారా వారు తమ పట్టు పెంచుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ అయినా చేయాల్సింది ఇదే. కానీ హత్యలు, భయోత్పాతాలు సృష్టించడం, రక్తాలు పారించడం ద్వారా రాజకీయ సిద్ధాంతాలను ఏనాడూ వ్యాపింపచేయలేం. బిజెపి విజయయాత్రను ఈ తరహా దాడులు ఆపలేవు. త్యాగాలు, బలిదానాలు బిజెపికి కొత్తేమీ కాదు. ఆ పార్టీ అధ్యక్షులు ఇద్దరు తాము నమ్మిన సిద్ధాంతాల కోసం బలిదానం చేశారు. ఇలాంటి చరిత్ర దేశంలో మరే పార్టీకీ లేదు. బిజెపిని హత్యా రాజకీయాల ద్వారా బెదిరించగలమనుకోవడం కమ్యూనిస్టుల మూర్ఖత్వం తప్ప మరేమీ కాదు. ■




# ప్రయాణికుల భద్రతే ప్రాధాన్యత

**రైల్వే ప్రయాణికుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యతగా చెప్పున్నారు రైల్వే మంత్రి పీయూష్ గోయెల్. రైల్వే మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించి డిసెంబర్ 12 నాటికి వంద రోజులు పూర్తైన సందర్భంగా ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక అంశాలను ప్రస్తావించారు. రైల్వేల భవిష్యత్తు, అభివృద్ధి, ప్రయాణికుల భద్రత, బుల్లెట్ ట్రైన్ తదితర అంశాలపై ఆలోచనలను పంచుకున్నారు.**

**ప్ర: మీరు పదవి చేపట్టిన చాలా కొద్దిరోజులకే రైళ్లు పట్టాలు తప్పడం వంటి ప్రమాదాలు, ఎల్ఫిన్‌స్టైన్ వంతెన విషాదం చోటుచేసుకున్నాయి. ఆదిలోనే ఈ శాఖ బాధ్యతలు ఇంత కటువుగా ఉంటాయని ఊహించారా?**

**జ:** ఈ అనుభవాలు పాఠాలు నేర్పాయి. రైల్వే వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి సురేష్ ప్రభు ప్రశంసనీయమైన కృషి చేశారు. ఆయన ప్రారంభించిన దాన్ని నేను కేవలం కొనసాగిస్తున్నాను. ప్రతి రైలు ప్రయాణికుడి ఆకాంక్షలను, అవసరాలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నాం. ఎల్ఫిన్‌స్టైన్ వంతెన మీద జరిగిన తొక్కిసలాట అత్యంత విషాదకరం. దాని తర్వాత ఆ ప్రమాదానికి అసలు కారణాలపై మేము లోతైన విశ్లేషణ చేపట్టాం.

**ప్ర: మీ విశ్లేషణలో ఏమి తేలింది?**

**జ:** ముంబాయి సబర్బన్ రైల్వే వ్యవస్థపై మరింత దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం స్పష్టంగా కనిపించింది. సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి వచ్చే ఐదేళ్లలో చేపట్టాల్సిన సమగ్ర చర్యలను పరిశీలిస్తున్నాం.

రైల్వే స్టేషన్లు, పాదచారి వంతెనలు, ప్లాట్‌ఫారాలు, స్టేషన్ లోపలికెళ్ళే, బయటకొచ్చే మార్గాలను విశ్లేషించే తీరులో కీలకమైన మార్పులు చేశాం. ఏదైనా ప్లాట్‌ఫారాన్ని బాగు చేయాలన్నా, పాదచారుల వంతెనను మెరుగు పరచాలన్నా, కొత్తది కట్టాలన్నా ఇక నుంచి ఎటువంటి బడ్జెట్ ఆంక్షలు, ఇబ్బందులు ఉండబోవు. ప్రయాణికుల సౌకర్యం కోసం దేశవ్యాప్తంగా దాదాపు 3,000 ఎస్కలేటర్లు ఏర్పాటు చేశాం. మూడు అంశాల ఆధారంగా స్టేషన్లను పునర్వర్గీకరించాల్సి ఉంది. ఆ మూడు అంశాలు: ఆదాయం, ప్రయాణికుల రద్దీ, వ్యూహాత్మక ప్రాధాన్యం. ఆదాయం ఎప్పుడూ ప్రధాన అంశమే. ఏ స్టేషన్ ముఖ్యమో నిర్ణయించడానికి అదొక ప్రాతిపదిక. అయితే ఇతర అంశాలు కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఉదాహరణకు మొఘల్ సరాయ్ ఆదాయం, ప్రయాణికుల సంఖ్యాపరంగా అంత ముఖ్యమైన స్టేషన్ కాకపోవచ్చు కాని అన్ని రైళ్ళు ఆ స్టేషన్ మీదుగా వెళతాయి ఎక్కువ ఆదాయం ఉండదు గనుక సబర్బన్ స్టేషన్‌లను ఇంతకుముందు సి-కేటగిరిలో చేర్చారు. కానీ ఇప్పుడు ప్రయాణికులకు సదుపాయాలు, అవసరాలు, భద్రత కోసం మరిన్ని నిధులు కేటాయించేందుకు వీలుగా స్టేషన్ల కేటగిరీలను మారుస్తున్నాం.

**ప్ర: కొన్ని అంశాల్లో రైల్వే శాఖ ఇస్రోతో కలిసి పని చేస్తున్నట్టు తెలిసింది. ఏయే రంగాల్లో మీరు కలిసి పనిచేస్తున్నారు?**

**జ:** రెండు ప్రధాన రంగాల్లో రైల్వేలు ఇస్రోతో కలిసి పని చేస్తోంది. ఒకటి అన్ని పనుల్ని జీపీఎస్ ద్వారా మ్యాపింగ్ చేయడం. రెండోది రైల్వే ఆస్తుల మ్యాపింగ్. రైల్వేల భూమి ఎక్కడ అందుబాటులో ఉన్నా దాన్ని డబ్లింగ్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఉపయోగిస్తాం.

కొన్ని చోట్ల భూముల్ని ఆదాయ వనరులుగా మార్చుకోడానికి ప్రయత్నిస్తున్నాం. ఇందులో ఒకటి గిడ్డంగుల నిర్మాణం. ఇందులో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వకు శీతల గిడ్డంగి సదుపాయం కూడా ఉంటుంది. ప్రస్తుతం ఏమి జరుగుతున్నదంటే రవాణాదారులు సరకుల ఉత్పత్తి ప్రదేశం నుంచి మొదట గిడ్డంగులకు తరలించి అక్కడి నుంచి రైల్వేలకు చేరుస్తున్నారు. ఈ మధ్యలో గిడ్డంగికి

తరలించాల్సిన అవసరం లేకుండా నేరుగా రైల్వే స్టేషన్లకు చేర్చే ఏర్పాట్లు చేయాలని మా ఉద్దేశం.

రెండోది, విస్తారమైన రైల్వే భూముల్ని గృహనిర్మాణం, ఇతర వాణిజ్య అవసరాలకు ఇచ్చి ఆ నిధుల్ని ప్రయాణికుల అవసరాలకు మళ్ళించడం.

**ప్ర: రైల్వేలలో భద్రతా ఇప్పటికీ పెద్ద సమస్యగానే ఉంది. దాని విషయంలో మీరేమి చేస్తున్నారు?**

**జ:** నా మొదటి, ముఖ్యమైన ప్రాధాన్యం ప్రయాణికుల భద్రతా. మేము చాలా కీలక నిర్ణయాలు తీసుకున్నాం. వాటి అమలు వివిధ స్థాయిల్లో ఉంది. అవన్నీ అమలు జరిగిన తర్వాత భారతీయ రైల్వేలు ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన రైల్వే వ్యవస్థగా మారుతుంది. ఉదాహరణకు సిగ్నలింగ్ వ్యవస్థను అత్యంత అధునాతనమైనదిగా, సమర్థమైనదిగా తీర్చిదిద్ది రైళ్ళు, ముఖ్యంగా పొగమంచు లేదా వర్షాలప్పుడు, ఒకదానితో ఒకటి ఢీకొనకుండా నివారించే సాంకేతిక పరిజ్ఞానాలను పరిశీలిస్తున్నాం. రైల్వే మంత్రిగా మొదటి నెలలో నేను కాపలాదారుల్లేని రైల్వే క్రాసింగ్‌లను ఏడాదిలో తొలగించాలన్న కీలక




నిర్ణయాన్ని తీసుకున్నాను. అన్ని జోన్‌ల నుంచి ప్రతిస్పందన బ్రహ్మాండంగా ఉంది. ప్రభుత్వం మాకు తగినంత మద్దతు ఇస్తే మరి కొన్నేళ్ళలో వాటిని కూడా తొలగించి అండర్‌పాస్‌లు, ఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తాం.

**ప్ర: దాదాపు రైల్వే మంత్రులందరూ అధిక నిర్వహణ వ్యయాల సమస్యను ఎదుర్కొంటున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహణ వ్యయం ఆదాయంలో 97 శాతానికి చేరుకుంది. దీనిపై మీరేమి చేస్తున్నారు?**

**జ:** మేము తప్పకుండా పరిస్థితిని మెరుగుపరుస్తాం. కార్యకలాపాల్లో సమర్థతను పెంచి సాధ్యమైన చోటల్లా ఖర్చుల్ని తగ్గిస్తాం. 2022 నాటికి నిర్వహణ వ్యయాలను ఆదాయంలో 80-85 శాతానికి తగ్గించగలమన్నది నా వ్యక్తిగత అభిప్రాయం.

**ప్ర: బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టును కాంగ్రెస్ విమర్శిస్తోంది?**

**జ:** అది కాంగ్రెస్ సహజ ధోరణి. వాళ్ళు ఏమి మొదలుపెట్టారో అది మరచిపోయారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టును మొదలు పెట్టిందే యూపీఏ హయాంలో. జపాన్‌తో చర్చలు మొదలైంది మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హయాంలో. కానీ ఆ తరువాత ఆయనే దాన్ని వ్యతిరేకించడం మొదలుపెట్టారు. మా ప్రభుత్వం పెద్దమొత్తంలో డబ్బు ఆదా చేసే తీరులో ఆ ప్రాజెక్టును ఖరారు చేసింది. ఆ 500 కిలోమీటర్ల మార్గం పొడవునా అభివృద్ధిని ప్రోత్సహించే విధంగా ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది.

**-జనసందేశ్ ప్రతినిధి**



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ సమక్షంలో బిజెపిలో చేరిన కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పారిశ్రామికవేత్త అనిల్ రెడ్డి, ఆయన అనుచరులు

డిసెంబర్ 19న మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గ్రామంలో డబల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం అసైన్డ్ భూములు కోల్పోయిన దళితులు, రైతులతో సమావేశమైన రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు డా॥ ఎస్.మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి విగ్నేశ్వర్ ఇతర బిజెపి నాయకులు



ఎక్కువగా పనిచేయడం, తక్కువగా తినడం, మితంగా మాట్లాడ్డం మంచివారి లక్షణాలు. - జగన్నాథ పండితుడు




# మనం కలిసి ఉండగలమా?




**రాం మాధవ్**
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి


అది క్రీ.పూ. 49వ సంవత్సరం. ఇటలీ ఈశాన్య ప్రాంతానికి చెందిన సైనిక జనరల్ గయస్ జూలియస్ సీజర్ రూబుకన్ అనే ఎక్కువ లోతు లేని నది దాటి రోమ్ నగరంలో ప్రవేశించాలని నిర్ణయించారు. రోమన్ చట్టం ప్రకారం సేనలతో రోమ్ నగరంలోకి ప్రవేశించడం నిషేధం. జూలియస్ రోమ్‌లోకి ప్రవేశించినందువల్ల అక్కడ అంతర్యుద్ధం జరిగింది. చివరకు జూలియస్ ఆ సామ్రాజ్యాన్ని ఆక్రమించారు. ఆయన జూలియస్ సీజర్‌గా మారారు. దీంతో "రూబికాన్ దాటడం" అనే ఉత్ప్రేక్షాలంకారం ప్రచారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని "నీచుడు" అని మణిశంకర్ అయ్యర్ కూడా రూబికాన్‌ను దాటారు. అయ్యర్ చేసిన పని చిన్న వివేచనా రహిత చర్యగా కనిపించవచ్చు. అందుకు ఆయనను క్షమాపణ చెప్పాలన్నారు. ఆయన పార్టీ ఆయనను సస్పెండ్ కూడా చేసింది. మరి జూలియస్ రూబికాన్ నదిని దాటడం కూడా రోమన్ చట్టాన్ని ఉల్లంఘించిన చిన్న అవివేక, అనుచిత చర్యగా భావించవచ్చు. కాని తేడా ఏమిటంటే జూలియస్ సీజర్ రోమన్ సామ్రాజ్యాన్ని జయిస్తే అదే అనుచిత చర్యకు పాల్పడిన మణిశంకర్ అయ్యర్ గుజరాత్ ఎన్నికలలో తన పార్టీని దిగజార్చారు.

రాజకీయాల్లో ఇలాంటి చిన్నపాటి అనుచిత చర్యలు తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తాయి. అందుకే రాజకీయ నాయకులు ప్రజా జీవనంలో ఎప్పుడూ అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలి. ఇదే మణిశంకర్ అయ్యర్ మోదీని "చాయ్ వాలా" అని పేర్కొన్నారు. ఆ మాట కాంగ్రెస్‌ను చాలా కాలం వెంటాడింది. 2007 గుజరాత్ శాసనసభ ఎన్నికలలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోదీని సోనియా గాంధీ "మృత్యు బేహారి" అనడం కాంగ్రెస్‌ను బాగా దెబ్బ తీసింది.

అయ్యర్ అనుచితంగా ఆ మాట అన్నప్పుడు ఆ వార్త విపరీతంగా పాకి పోయింది. అదే సమయంలో రాజస్థాన్‌లో ఓ ఘోర సంఘటన జరిగింది. ఒక ముస్లింను కిరాతకంగా హత్య చేశారు. హంతకుడే ఆ ఘోర దృశ్యాన్ని వీడియోలో చిత్రీకరించాడు. సగం శరీరం కాలిపోయిన వ్యక్తిని కొట్టి చంపాడు. ఆ హంతకుడు మరో వీడియో చిత్రీకరించి లవ్ జిహాద్‌కు పాల్పడుతున్న వారికి గుణపాఠం చెప్తానని ప్రతిజ్ఞ చేశాడు.

ఆ తర్వాత రెండు మూడు రోజులకు కర్నాటకలో ఓ హిందూ బాలుడి శవం భయంకరమైన స్థితిలో కనిపించింది. ఆ బాలుడి వృషణాలు కోసేశారు. కాల్చేశారు. తల చితగ్గొట్టారు. రెండు వర్గాల మధ్య ఘర్షణకు అతను బలయ్యాడంటున్నారు. హంతకులను చట్టం ఆధారంగా శిక్షిస్తారు. కాని ఈ పని చేసే వారి అసంబద్ధ ప్రేలాపనలను, దాని వెనక ఉన్న కారణాలను సీరియస్‌గా చూడాలి.

> **అన్ని రకాల పిచ్చిపనులను – అవి మణిశంకర్ అయ్యర్ లాగా నోరు పారేసుకోవడం కావచ్చు, భౌతిక దాడులకు పాల్పడడం కావచ్చు. అలాంటి సంఘటనలు జరిగినప్పుడు మనం గట్టిగా మాట్లాడాల్సిందే. అలాంటి ఘటనలను గొంతెత్తి నిరసించాల్సిందే. నైతికతను పరిరక్షించడానికి మన సేనలను మోహరించాల్సిందే.**

1991లో అమెరికా లాస్ ఏంజిలెస్‌లో శ్వేతజాతి పోలీసులు రోడ్నీ కింగ్ అనే నల్ల జాతి యువకుడిని చితకబాదారు. కింగ్ ఆ తర్వాత కోలుకున్నాడు. కాని న్యాయవ్యవస్థ ఆ పోలీసు అధికారులను శిక్షించకుండా వదిలేయడం దౌర్జన్యకాండకు దారి తీసింది. లాస్ ఏంజిలెస్‌లో వారం పాటు హింసాకాండ, లూటీలు కొనసాగాయి. ఆ ఆగ్రహంతో ఏ పాపం ఎరుగని శ్వేతజాతీయుల మీదా దాడులు జరిగాయి.

1992 మే 1న రోడ్నీ కింగ్ ఓ టెలివిజన్ ఇంటర్వ్యూలో అన్న మాటలు అమెరికన్ల మనసులను కలచి వేసింది. రోడ్నీ కింగ్ "మనం కలిసి ఉండగలమా?" అన్నాడు. మనం ఇదే ప్రశ్న అడగాల్సిన స్థితిలో ఉన్నాం. సుగుణాలను, విలువలను మనమే సృష్టిస్తాం. వీటిని మనమే సమర్థిస్తాం. గో సంరక్షణ ఓ సద్గుణం. మహాత్మా గాంధీ అంతటి వారు దీని కోసం జీవితాన్నే అంకితం చేశారు. గో రక్షణ కోసం తాను స్వాతంత్ర్య పోరాటాన్ని వాయిదా వేయడానికైనా సిద్ధంగా ఉన్నానని గాంధీ ఓ సందర్భంలో రాశారు. వేలాదిమంది భారతీయులు గో రక్షణలో నిమగ్నమై ఉన్నారు. కోట్లాది మంది గోవును పూజిస్తారు. కాని మానవ జీవితం పవిత్రమైంది. ఒక పవిత్రతను కాపాడడానికి పవిత్రమైన జీవితాన్ని అంతం చేయడాన్ని ఎలా సమర్థించగలం?

పవిత్రత పేరు మీద జరుగుతున్న హింసాకాండను మనందరం వ్యతిరేకించాలి అన్నందుకు ఓ సత్పురుషుడు నన్ను అహంకారి అన్నారు. గో రక్షణ పేర జనాన్ని కొట్టి చంపడానికి సంబంధించి అనేక కేసులున్నాయి గాని గోవులను అక్రమ రవాణా చేసే వారే గోవులను హతమారుస్తున్నారని ఆయన వాదించారు. ఆయన అన్న మాట నిజమే కావచ్చు. నేరస్థులు చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తారు. చట్టం వారిని శిక్షించాలి. కాని పౌరులు పవిత్రమైన వాటిని ఉల్లంఘించేటప్పుడు సిద్ధాంత ప్రాతిపదికపై సమర్థించుకుంటే సమాజం దాన్ని ఎదిరించాలి.

అలాంటి సమయంలో నాయకులు – వారు రాజకీయ నాయకులైనా మరెవరైనా "రూబికాన్ నది"ని దాటాల్సిందే. మనం అన్ని రకాల పిచ్చిపనులను – అవి మణిశంకర్ అయ్యర్ లాగా నోరు పారేసుకోవడం కావచ్చు, భౌతిక దాడులకు పాల్పడడం కావచ్చు. అలాంటి సంఘటనలు జరిగినప్పుడు మనం గట్టిగా మాట్లాడాల్సిందే. అలాంటి ఘటనలను గొంతెత్తి నిరసించాల్సిందే. నైతికతను పరిరక్షించడానికి మన సేనలను మోహరించాల్సిందే. "నైతికత మానవజాతికి ఉన్న మహత్తరమైన శక్తి. దాని వల్లే నాగరికత సాధ్యమైంది," అని జోనాథన్ హైదిత్ "రైటియస్ మైండ్" అన్న గ్రంథంలో రాశారు. ఆగ్రహావేశాలను ప్రదర్శించేటప్పుడు నిగ్రహాన్ని కోల్పోవడం మన సమస్య. మనకు ఇష్టమైన వాటినే సమర్థిస్తాం. ఇష్టం కాని వాటిని ఖండిస్తాం. ఇష్టంలేని సంఘటనలు జరిగినప్పుడు ఉద్రేకపడతాం. అరుస్తాం. లేకపోతే మౌనంగా ఉంటాం. మనకు ఇష్టమైనప్పుడు మాత్రమే కాకుండా అన్యాయం జరిగినప్పుడల్లా మనం "రూబికాన్ నది"ని దాటాల్సిందే. ■



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. – గాంధీ

# స్పీకర్ల వ్యవస్థ గౌరవాన్ని కాపాడాలి




**రావుల శ్రీధర్ రెడ్డి**
బిజెపి తెలంగాణ అధికార ప్రతినిధి


ఈ మధ్య పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద జేడీ(యూ) సభ్యులైన శరద్ యాదవ్, అన్వర్ అలీలను రాజ్యసభకు అనర్హులుగా ప్రకటించారు. పార్టీలోని మెజారిటీ సభ్యుల మద్దతు కోల్పోవడంతో పాటు, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నందుకే అనర్హులుగా ప్రకటించామని రాజ్యసభ చైర్మన్ అయిన భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రకటించారు. సదరు సభ్యులపై ఫిర్యాదు అందిన నెల రోజుల లోపే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటువంటి సందర్భాల్లో మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించాలని అన్ని రాష్ట్రాల ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

ఈ విషయంలో వెంకయ్య నాయుడు చూపిన నిక్కచ్చితనం ఫిరాయింపుల నిరోధక చట్టానికి బలం చేకూర్చింది. పార్టీలు మారి, 'మాపై వచ్చిన ఫిర్యాదులు మమ్మల్నేమీ చెయ్యలేవు' అనుకునే 'ఆయారాం గయారాం'లకు ఈ నిర్ణయం చెంపపెట్టు లాంటిది. అదే సమయంలో వివిధ రాష్ట్రాల్లోని చట్టసభల ప్రిసైడింగ్ ఆఫీసర్లకు కూడా ఈ నిర్ణయం ఒక నైతిక పరమైన సవాలు విసిరినట్లైంది.

అసలు ఫిరాయింపు నిరోధక చట్టం ఏం చెబుతోందంటే... రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లోని పేరా 2 (1) (ఏ) ప్రకారం ఏదేని చట్టసభ సభ్యుడు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకుంటే, 2 (1)(బి) ప్రకారం పార్టీ విప్‌ను ధిక్కరించి పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేస్తే, లేదా ఓటింగ్‌కు గైరుహాజరైతే వారు సభ్యులుగా కొనసాగడానికి అనర్హులవుతారు. రవి నాయక్ వర్సెస్ సుప్రీం కోర్టు కేసులో... సభ్యుడు రాజీనామా చేయకున్నా, ఆ సభ్యుడి కార్యకలాపాలు ఎన్నికైన పార్టీకి వ్యతిరేకంగా ఉంటే, అతను పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నట్లుగానే భావించాలని, తద్వారా ఆ సభ్యుడు అనర్హుడవుతాడని సుప్రీంకోర్టు స్పష్టీకరించింది. సొంత పార్టీకి వ్యతిరేకంగా ఇతర పార్టీ సభ్యుడిని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరడం కూడా పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవడమేనని సూత్రీకరించింది. అయితే ఈ చట్టానికి కూడా కొన్ని పరిమితులు ఉన్నాయి. ఒక పార్టీ మరో పార్టీలో విలీనమైనా లేదా ఒక పార్టీలోని మూడింట రెండు వంతుల సభ్యులు మరో పార్టీలో చేరినా రెండు పార్టీల సభ్యులూ అనర్హులయ్యే అవకాశం లేదు. కానీ, పై నిబంధనలన్నిటినీ తోసిరాజని నిస్సంకోచంగా, నిర్భీతిగా, యథేచ్ఛగా పార్టీలు మారుతున్న వారి విషయంలో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయనటంలో సందేహం లేదు. నిబంధనలలో ఉన్న వెసులుబాట్లను ఆసరాగా చేసుకొని అధికార పార్టీకి వత్తాసు పలికే ప్రిసైడింగ్ ఆఫీసర్లు ఉన్నంతకాలం, 'నవ్వి పోదురుగాక నాకేంటి సిగ్గు' అనుకునే నాయకులున్నంత కాలం ఈ ఫిరాయింపుల పర్వం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంటుంది.

రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఉదాహరణలు తీసుకొంటే... తెలంగాణలో కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, వైసీపీ సభ్యులు టీఆర్ఎస్‌లో చేరితే, ఏపీలో వైసీపీ సభ్యులు టీడీపీలో వరుసపెట్టి చేరుతున్న వైనం చూస్తున్నాం. వీరిలో కొందరిని గెలిచిన పార్టీ సభ్యులుగా శాసనసభ బులెటిన్లలో పేర్కొంటున్నప్పటికీ అధికార పార్టీలో ఏకంగా మంత్రులైపోయిన సందర్భం కూడా చూస్తున్నాం. తెలంగాణలో మాత్రం టీడీపీ శాసనసభా పక్షం టీఆర్ఎస్‌లో విలీనమైనట్లుగా స్పీకర్ ప్రకటించారు.

కొందరు నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నామంటే, మరికొందరు ప్రభుత్వాధినేత విజన్ చూసి జాయిన్ అవుతున్నామంటున్నారు. ప్రజలు మాత్రం 'ఎవరి అభివృద్ధి కోసం' అని చర్చించుకుంటున్నారు. ఫిరాయింపుదారులకు మాత్రం అధికార పార్టీలోకి వెళ్లేముందున్న కేసులు మాయమైపోతున్నాయి. భూ కబ్జాలు, అక్రమనిర్మాణాలు అధికారపార్టీలో చేరగానే సక్రమమై పోతున్నాయి. బోనస్‌గా కాంట్రాక్టులు, పదవులు దొరుకుతున్నాయి.

రాజకీయ అవినీతిని నిర్మూలిస్తామని చెప్పిన పెద్ద మనుషులకి ఇదంతా అవినీతిగా అనిపించకపోవడం విడ్డూరమే! అవినీతి అంటే ఏదో పనికి కమిషన్ తీసుకోవడమేనా? ఫిరాయింపుల ద్వారా వచ్చిన పదవుల నేమనాలి? ఈ మధ్య చాలా మంది మాట్లాడేదేమంటే, ప్రజలు ఓటు వేయడానికి అభ్యర్థిని ఎంచుకునేప్పుడు అవినీతిపరుడు అనేది ప్రాతిపదికే కాదని.. అవినీతినే నేరం అనుకుంట.. ఎన్నుకోడానికి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ అభ్యర్థులే దొరకరు అన్నంతగా ప్రజల్ని మానసికంగా సిద్ధం చేస్తున్నారు. మరోవైపు, 'ఫిరాయింపులు చాలా కామన్, ఏ పార్టీలో గెల్చినా అధికార పార్టీలోకి వెళ్లేనే ఫ్యాషన్, నియోజకవర్గ అభివృద్ధే మా ఫ్యాషన్, మీరెవ్వరు కాకూడదు పరేషాన్' అన్నట్టుగా, అవినీతి మా జన్మహక్కు అన్నంతగా ప్రచారం చేస్తున్నారు. ఈ తతంగానికి కొత్త కొత్త పదాలతో గౌరవాన్ని చేకూర్చే ప్రయత్నం చేస్తున్నారు. 'రాజకీయ పునరేకీకరణ', 'వ్యవస్థలలో పునరేకీకరణ' తదితర పదాలతో ప్రజల్ని ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారు. 'పురాణాల్లో, ఇతిహాసాల్లో కూడా పార్టీ మారిన వాళ్ళున్నారు, సుగ్రీవుడు వాలిని వదిలి రాముని చెంత చేరలేదా? విభీషణుడు రావణుని వెన్నుపోటు పొడవలేదా? ఈ మధ్య దేవుడు కూడా అవినీతిపరులకు వరాలెక్కు విస్తున్నాడు. కోట్లాది రూపాయలతో పట్టుబడ్డ శేఖర్ రెడ్డి టీటీడీ సభ్యుడుగా దేవుడి అనుగ్రహం లేకుండా నియమితులయ్యారా? ఆయన అవినీతిపరుడే కదా?' అని ఎదురు ప్రశ్నిస్తున్నారు.

ప్రజలు యథావిధిగా 'మనమేం చేయగలం? ఘోరాలన్నీ మామూలవుతున్నప్పుడు మనం మాత్రం తొందరెందుకు పడాలి? ఎన్నికలప్పుడు చూద్దాంలే' అని మిన్నకుంటున్నారు. నిజంగానే ఎంత కడుపు మండినా ప్రజలు సత్వరం ఏమీ చెయ్యలేరు. కానీ స్పీకర్లు, మండలి చైర్మన్లకు ఏమైంది? వారెందుకు నెలల తరబడి నిర్ణయాలు తీసుకోరు? కోర్టులు చెప్పినా చలించరెందుకు? రాజీనామా చేసిన చట్టసభ

వర్తమానం

## టైమ్స్ సర్వే

# మోదీ తిరుగులేని నేత

● సుధా కస్తూరి

నరేంద్ర మోదీని కాంగ్రెస్ ఇష్టం వచ్చిన భాషలో, ఇష్టం వచ్చిన రీతిలో తిట్టవచ్చు గాక. కమ్యూనిస్టులు బిజెపిపై పగలూ రాత్రీ తేడా లేకుండా అసత్య విమర్శల వర్షం కురిపించవచ్చు గాక. ఆమ్ ఆద్మీ, తృణమూల్ వంటి చిరు పార్టీలు పెను గోల ఎంతైనా చేయవచ్చు గాక. కానీ ప్రజల తీర్పు ఏమిటన్నదే అసలు కొలమానం. పత్రికల్లో ఏ కుహనా మేధావి ఏం రాస్తున్నాడు, ఛానెళ్లలో ఏ వాగాడంబరుడు ఏం చెబుతున్నాడు అన్నది అసలైన తీర్పు కాదు. ప్రజా తీర్పు మాత్రమే ఏకైక తీర్పు.

భారత ప్రజల తీర్పు ఏమిటి? ఈ విషయంపై దేశంలోనే అతిపెద్ద మీడియా గ్రూప్ టైమ్స్ ఆఫ్ ఇండియా ఒక మెగా సర్వే నిర్వహించింది. ఇది ఆషామాషీ సర్వే కాదు. మరాఠీ భాషలోని మహారాష్ట్ర టైమ్స్, బెంగాల్‌లోని ఏ సమయ్, కర్నాటకలోని విజయ కర్నాటక, హిందీ భాషలో నవభారత్ టైమ్స్, తమిళనాడు, కేరళల్లో తమిళ, మలయాళ సమయం, తెలుగులో సమయం, గుజరాతీలో ఐమ్ గుజరాత్, ఇంగ్లీష్‌లో టైమ్స్ ఆఫ్ ఇండియాలు కలిసి ఒక బృహత్తర సర్వే నిర్వహించాయి. తొమ్మిది భాషల్లో పది టైమ్స్ గ్రూప్ సంస్థలు ఈ సర్వేని చేపట్టాయి. డిసెంబర్ 12 నుంచి 15 వరకూ 72 గంటల పాటు ఈ సర్వేని నిర్వహించారు. దీనిలో అయిదు లక్షల మంది పాల్గొన్నారు. కాబట్టి ఇది దేశవ్యాప్త జనాభిప్రాయానికి అద్దం పడుతుంది.

ఈ సర్వేలో అన్నిటికన్నా ప్రధానమైన విషయం ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బిజెపికే అఖండ విజయం కట్టబెట్టడం



ఖాయమని తేలింది. నోట్లరద్దు, జీఎస్‌టీలపై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు పట్టించుకోవడం లేదు. దేశంలో 76 శాతం మంది ప్రజలు నరేంద్ర మోదీకే తమ ఓటు అని స్పష్టంగా, ఎలాంటి శషభిషలు లేకుండా చెప్పారు. రాహుల్ గాంధీకి కేవలం 20 శాతం మంది మాత్రమే మద్దతిస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ సహా మిగతా నాయకులందరికీ నాలుగు శాతం మంది మాత్రమే మద్దతు పలికారు. రాహుల్ గాంధీని అధ్యక్షుడిగా నియమించిన తరువాత కాంగ్రెస్ బిజెపికి ప్రత్యామ్నాయం అవుతుందా అని ప్రశ్నించగా, 73 శాతం మంది కాదు అని ఢంకా బజాయించి చెప్పారు. 21 శాతం మంది మాత్రమే అవునని చెప్పారు. రాహుల్ గాంధీ ఓటర్లతో మమేకమవుతున్నారా అని ప్రశ్నించగా 55 శాతం మంది కాదని చెప్పారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు అని ప్రశ్నించగా 79 శాతం మంది బిజెపియే విజయం సాధిస్తుందని చెప్పారు. రాహుల్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్‌కు కేవలం 16 శాతం మద్దతు లభించింది. నరేంద్ర మోదీ రాజకీయ ఐకాన్‌గా, ఆదర్శ అనుకరణీయ వ్యక్తిత్వంగా యువత ఓటును సాధించారు.

నవంబర్ నెలలో సుప్రసిద్ధ అమెరికన్ సర్వే సంస్థ ప్యూ నిర్వహించిన సర్వేలోనూ ఇలాంటి ఫలితాలే వచ్చాయి. పది మందిలో తొమ్మిది మంది ఆయనను సమర్థించారు. ముఖ్యంగా 19 నుంచి 29 ఏళ్ల వయసులో ఉన్న యువతలో ఆయన పట్ల చాలా గట్టి మద్దతు ఉందని సర్వే తేల్చి చెప్పింది. ఆర్థిక పరిస్థితి విషయంలో, విదేశాంగ విధానం విషయంలో, రక్షణ వ్యవహారాల విషయంలో మోదీకి ప్రజల నుంచి, ముఖ్యంగా యువత నుంచి చాలా గట్టి మద్దతు ఉందని సర్వే తెలియచేసింది.

ఇంతకుముందు నవంబర్ నెలలో మరో ప్రముఖ పత్రిక హిందుస్తాన్ టైమ్స్ యువతలో జనాభిప్రాయ సేకరణ చేసింది. ప్రధానమంత్రి మోదీ యువతకు ఆదర్శమని, ఆయన జీవితాన్ని అనుసరించాలని చాలా మంది యువత భావిస్తున్నట్టు ఈ సర్వేలో తేలింది.

ఈ సర్వేలన్నీ కొత్త విషయమేమీ చెప్పడం లేదన్నది ఇక్కడ గమనించాల్సిన విషయం. మోదీకి, బిజెపికి తిరుగులేని ప్రజాదరణ ఉందని పదేపదే వెల్లడవుతూనే ఉంది. గత నాలుగేళ్లలో 27 ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది ఒకే ఒక్క రాష్ట్రంలో. రాబోయే కర్నాటక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కావడం ఖాయం. స్పాన్సర్డ్ ప్రచారం ఎంత చేసినా, ప్రజలు బిజెపి పాలనను, నరేంద్ర మోదీ నాయకత్వాన్ని పూర్తిగా సమర్థిస్తున్నారన్నది వాస్తవం. ■

ప్రతినిధులు సైతం తమ రాజీనామాను అవసరమైన ఫార్మాట్లలో ఎందుకివ్వరు? స్పీకర్ల వ్యవస్థకు రాజ్యాంగంలో ఒక విశిష్ట స్థానం ఉంది. ప్రజల దృష్టిలో అత్యున్నత గౌరవం ఉంది. కానీ, ఫిరాయింపులకు సంబంధించి ఈ వ్యవస్థ స్పందిస్తున్న తీరు చాలా సందర్భాల్లో అభ్యంతరకరంగా ఉంటోంది. ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని నిష్కర్షగా అమలు చెయ్యాల్సిన వ్యవస్థ, అధికార పార్టీల రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తోందేమోనన్న అనుమానాలకు బలం చేకూర్చుతోంది.

స్పీకర్ల విచక్షణాధికారాలు కొన్ని సార్లు ఆయా రాష్ట్రాల రాజకీయ పరిస్థితిని అస్తవ్యస్తం చేస్తున్నాయి. చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరగాలని కోరుకోవడం కూడా అత్యాశ అనిపించే పరిస్థితి నెలకొంది. చర్చల్లో అంతరాయాలకు స్పీకర్లను పూర్తిగా తప్పు పట్టలేకపోయినా, కొన్ని సందర్భాల్లో అధికార పక్షం పట్ల చూపిస్తున్న మితిమీరిన పక్షపాతం, విపక్ష సభ్యులు స్పీకర్లపై వ్యక్తిగత దూషణలకు దిగేందుకు దోహదం చేస్తోంది.

వెంకయ్య నాయుడు తీసుకున్న నిర్ణయం చూసిన తర్వాతైనా తెలుగు రాష్ట్రాల్లో ఫిరాయింపుల నిరోధక చట్టం అమలుకు ప్రయత్నాలు జరగాలి. పార్టీ ఫిరాయించిన సభ్యులపై వచ్చిన ఫిర్యాదులపై సత్వరమే నిర్ణయం తీసుకోవాలి. సరైన ఫార్మాట్లో రాజీనామా చేయకపోతే, సరైన ఫార్మాట్లో తెప్పించుకోవాలి. లేదా, ఉద్దేశం స్పష్టమైంది కనుక ఆ రాజీనామాను ఆమోదించాలి. తద్వారా స్పీకర్ల వ్యవస్థ పట్ల ప్రజలకున్న గౌరవాన్ని, విశ్వాసాన్ని కాపాడాలి. ■



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. – గాంధీ



విశ్లేషణ

# కేటీఆర్‌కు ఎన్జీటీ షాక్!

● కృష్ణ చైతన్య

హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామంటూ భారీ ప్రణాళికలు ప్రకటించే మంత్రి కె.టి.రామారావుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ షాక్ ఇచ్చింది. జవహర్‌నగర్‌లో డంప్‌యార్డ్ తరలించమని పలు నెలలుగా స్థానికుల ఆందోళనలను పట్టించుకోని మూడు నెలలుగా తరలించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తరువు ఇవ్వడంతో ప్రభుత్వం నోట మాట రావడం లేదు.

వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణకై క్రియాత్మక చర్యలు తీసుకోకుండా హైదరాబాద్‌ను ప్రపంచ నగరంగా ఎలా చేయాలని టీఆర్ఎస్ ప్రభుత్వం భావిస్తుందో అర్థం కావడం లేదు. పైగా పారిశుద్ధ్యం అమలులో దేశానికే తలమానికంగా పని చేస్తున్నామని, పలు అవార్డులు, రివార్డులు పొందుతున్నామని ఘనంగా చెప్పుకొంటున్నారు. క్షేత్రస్థాయిలో వ్యర్థాలను శాస్త్రీయబద్ధంగా నిర్మూలించే వ్యవస్థ ఏర్పాటు కాకపోవడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది.

జవహర్‌నగర్ డంప్‌యార్డ్ వెదజల్లుతున్న కాలుష్యం కారణంగా సమీపంలోని 40 గ్రామాల్లోని రెండు లక్షల మందికి పైగా ప్రజల జీవితాలు విషపూరితమవుతున్నాయి. గత్యంతరం లేక వారు ఉద్యమబాట పట్టారు. వారికి సంఘీభావంగా నిలబడిన బిజెపి నేతలు వారి పరిస్థితులను జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ దృష్టికి తీసుకొచ్చి, అక్కడి నుండి ఆదేశాలు జారీ అయ్యేటట్లు చేశారు. “ఈ విషయమై ఇంకా వాదోపవాదాలు అవసరం లేదు” అంటూ ట్రిబ్యునల్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

గత రెండు, మూడు సంవత్సరాలుగా అనేకమంది నాయకులను, అధికారులను కలిసి వినతి పత్రాలు ఇస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోక పోవడంతో వారు ఆందోళన బాట పట్టాల్సి వచ్చింది. వారికి సంఘీభావం ప్రకటించిన బిజెపి నాయకులు నవంబర్ 30న సుమారు 350 పేజీల ఫిర్యాదును ట్రిబ్యునల్ ముందు ఉంచారు. ఆయా ప్రతులను తెలంగాణ ప్రభుత్వానికి, తెలంగాణ కాలుష్య నివారణ బోర్డుకు, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లకు కూడా పంపినా ప్రయోజనం లేకపోయింది.

డిసెంబర్ 7న ఈ ఫిర్యాదును పరిశీలించిన ట్రిబ్యునల్ ఎటువంటి వాదోపవాదాల అవసరం లేదని, ప్రభుత్వం నుండి వివరణ కూడా అవసరం లేదంటూనే నేరుగా ఉత్తరువులు జారీచేసింది. ఆ విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య, నేరపూరిత ధోరణిపై చెంపదెబ్బ కొట్టినట్లు అయ్యింది. మూడు నెలల్లోగా ఆ డంప్‌యార్డ్‌ను వేరే ప్రాంతానికి తరలించాలని ఆదేశించింది. 2016 చట్టంలో సూచించిన ప్రకారం వ్యర్థాలను నిర్మూలించాలనీ తెలంగాణ ప్రభుత్వానికి స్పష్టం చేసింది.

నగరంలోని వ్యర్థాలను డంప్ చేయడానికి జవహర్‌నగర్ డంప్‌యార్డ్‌ను ఎంచుకోవడంలో గాని, నిర్వహించడంలో గాని గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎటువంటి శాస్త్రీయ పద్ధతిని అవలంబించడం లేదని ఈ ఫిర్యాదులో క్రియాశీలకంగా వ్యవహరించిన బిజెపి రాష్ట్ర ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ డా॥ తూడి ఇంద్రసేనారెడ్డి విమర్శించారు. ఈ యార్డ్ బాధ్యతలు చేపట్టిన రాంకీ కంపెనీ గాని, ప్రభుత్వం గాని చట్టానికి లోబడి విధివిధానాలు పాటించడం లేదని దుయ్యబట్టారు. రూ.5,000 కోట్ల వార్షిక బడ్జెట్ కలిగిన జీహెచ్ఎమ్సీ కనీసం గ్రామస్థాయి చెత్త తొలగింపు ప్రక్రియను కూడా అమలు చేయకపోవడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. క్లీన్ ఎయిర్ అథారిటీ ఏర్పాటు చేస్తామని, టోక్యో మాదిరిగా చెత్తను నిర్వహిస్తామని చెప్పుకొంటున్న ప్రభుత్వ నేతలు కనీస పారిశుద్ధ్య అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదు. అవసరమైన నిధులను కేటాయించడం లేదు.

టోక్యో వంటి నగరాలలో సేకరించే వ్యర్థాలకు హైదరాబాద్‌లో సేకరించే వ్యర్థాలకు చాలా తేడా ఉంటుందని మన నేతలకు అర్థం అవుతున్నట్లు లేదు. ముఖ్యంగా పలు పరిశ్రమలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా ప్రమాదకర రసాయనిక వ్యర్థాలను మూసీ నదిలో వదిలేస్తున్నాయి. వాటిని కట్టడి చేసే ప్రయత్నం చేయడం లేదు. మూసీ నది పునరుద్ధరణ కోసం, కాలుష్య నివారణ కోసం వందల కోట్ల రూపాయల వ్యయం కాగల పలు పథకాలను ప్రకటించడమే గాని ఒక్కడుగు కూడా ముందుకు పడడం లేదు. నిధుల కేటాయింపు జరగడం లేదు.

హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా మార్చే పేరుతో మంత్రి కేటీఆర్, ఆయనకు సన్నిహితంగా ఉండే అధికారులు తరచూ విదేశీ పర్యటనలు చేసి వస్తున్నారు. హైదరాబాద్ పరిస్థితుల పట్ల పూర్తి అవగాహన ఉండి, పరిశోధనలు చేసి, గతంలో గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించి పలు ముప్పుల నుండి నగరాన్ని కాపాడే ప్రయత్నం చేసిన పలువురు శాస్త్రజ్ఞులు, నిపుణులు నగరంలో ఉన్నారు. వీరిలో కొందరికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కూడా ఉంది. అటువంటి వారిని సంప్రదించి తక్షణం తీసుకోవాల్సిన చర్యల గురించి ఒక కార్యాచరణ రూపొందించే ప్రయత్నం చేయడం లేదు. ప్రభుత్వం తాను చేపట్టాలి అనుకొంటున్న కార్యక్రమాలలో అటువంటి వారిని భాగస్వాములుగా చేస్తే ఎంతో ప్రయోజనం ఉంటుంది. కానీ హైదరాబాద్‌లో కాలుష్య సమస్యను ప్రస్తావించే వారిని ప్రతిపక్షాలకు చెందిన వ్యక్తులుగా చిత్రీకరిస్తూ దూరంగా ఉంచే ప్రయత్నం చేస్తున్నారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి ధోరణి, నిర్లక్ష్యపూర్వక వైఖరి కారణంగానే జవహర్‌నగర్ డంప్‌యార్డ్ ప్రమాదకరంగా మారిందని చెప్పవచ్చు. సుమారు 60 లక్షల జనాభా నుండి ఉత్పన్నమయ్యే వ్యర్థాలను 300 ఎకరాల విస్తీర్ణంలో ఎటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించకుండా పారవేస్తూ ఉండడం విస్మయం కలిగిస్తోంది. దాదాపు 500 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను ప్రభుత్వం ఒకే చోట, ఒకే రోజు పడేస్తూ, వాటిని ఏమి చేయాలో తోచక ప్రేక్షకపాత్ర వహించడం కనిపిస్తోంది.

వినాశకరమైన ఈ పద్ధతికి స్వస్తి పలికి, ప్రస్తుతం రాంకీ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకొని, ఆధునిక పరిజ్ఞానం గల కొత్త కంపెనీల నుండి టెండర్లను ఆహ్వానించి డంప్‌యార్డ్‌ను నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. అక్కడి నుండి ప్రవహించే కలుషిత నీరు కలిసి మూసీ కలుషితమవుతోంది. గాలి, నీరు, నేల కలుషితమవుతూ ఉండడంతో హైదరాబాద్ నగరంలో కాలుష్యం ప్రమాద స్థాయికి చేరుకొంటుందని బిజెపి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.■

అనుభవాలతో పండిన ముఖబింబం పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. - బైరస్




# హైదరాబాద్‌ను వెంటాడుతున్న డ్రగ్స్ కళంకం!

• ప్రవీణ్

హైదరాబాద్‌ను సుందరమైన ప్రపంచ నగరంగా మారుస్తామని మూడున్నరేళ్లుగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఎన్నో ఆకర్షణీయమైన కలలను ప్రజల ముందు ఉంచుతున్నారు. తనయుడు కె.టి.రామారావుకు ఐటీతో పాటు మునిసిపల్ పరిపాలన శాఖలను అప్పచెప్పి హైదరాబాద్‌పై పెత్తనం ఆయనదే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆయన తరచూ విదేశాలకు వెళ్లి రావడం, హైదరాబాద్ స్వరూపాన్నే మార్చివేస్తున్నామంటూ వందలు, వేల కోట్ల రూపాయల వ్యయం కాగల పలు పథకాలను ప్రకటిస్తూ ఉన్నారు. ఆ ప్రకటనలు అమలుకు నోచుకోవడం లేదు.

నగరంలో మౌలిక సదుపాయాలను పెంపొందించే కృషి నత్తనడకన నడుస్తుండగా, నేర సామ్రాజ్యం మాత్రం యథేచ్ఛగా కొనసాగుతూనే ఉంది. పోలీస్ శాఖ ఆధునీకరణకు మంజూరైన నిధులను కార్ల కొనుగోలుకు ఖర్చు పెట్టడం మినహా నేర పరిశోధనకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం పట్ల దృష్టి కేంద్రకరించడం లేదు. కొన్ని నెలల క్రితం పెను సంచలనం సృష్టించిన డ్రగ్స్ మాఫియా నుండి ప్రజల దృష్టి మళ్లించడంలో ప్రభుత్వం విజయం సాధించినట్లు కనిపిస్తున్నది.

పలువురు సినీ ప్రముఖులకు ఈ మాఫియాతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయంటూ సంచలనం రేపి, విశేష ప్రచారం కల్పించి వారిని ప్రశ్నించారు. వారిని నిందితులుగా పిలిచారా.. సాక్ష్యులుగా పిలిచారా.. కేవలం అనుమానాలపై పిలిచారా.. అన్న విషయాలలో ఇప్పటి వరకు స్పష్టత లేదు. వీరే కాకుండా మరి కొంతమంది సినీ ప్రముఖులు కూడా ఉన్నారని, వారికి కూడా సమన్లు జారీ చేయనున్నామని సంకేతాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు సినీ ప్రముఖుల పేర్లు వార్తలలో హల్‌చల్ చేశాయి. ప్రశ్నించిన వారిని అవసరమైతే మరోసారి పిలిచి ప్రశ్నిస్తామని కూడా చెప్పారు.

అయితే సినీ ప్రముఖులను ప్రశ్నించడానికి ఎంతో ప్రచారం కల్పించిన దర్యాప్తు అధికారులు ఆ తరువాత ఈ కేసు ఏమైందో నోరు మెదపడం లేదు. పలు ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థలలో డ్రగ్స్ యథేచ్ఛగా సరఫరా అవడం కూడా బయట పడింది. ఆయా సంస్థలపై తీసుకున్న చర్యల గురించి నోరు విప్పడం లేదు. దీనిపై ఎవరెవరిని ప్రశ్నించిందో కూడా తెలుపలేదు. కొందరు రాజకీయ ప్రముఖుల అండదండలు ఈ మాఫియాకు ఉన్నట్లు, అధికార పక్షంలో కొందరు ప్రముఖుల మద్దతు ఉన్నట్లు కథనాలు వచ్చినా వారెవరినీ ప్రశ్నించే సాహసం చేసినట్లు లేదు.

అప్పట్లో వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు లభించక రైతాంగంలో నెలకొన్న తీవ్రమైన అసంతృప్తి నుండి ప్రజల దృష్టి మళ్లించడం కోసమే డ్రగ్స్ మాఫియాతో సంబంధం ఉన్నట్లు సినీ ప్రముఖులను ప్రశ్నించి హడావుడి సృష్టించినట్లు భావించాల్సి వస్తుంది. పలువురు

> **హైదరాబాద్‌లో చాలాకాలం క్రితం నుంచే సెలబ్రిటీల దగ్గర నుంచి నైజీరియన్ల వరకు పలువురి దగ్గర పెద్దమొత్తంలోనే డ్రగ్స్ పట్టుబడ్డాయి. కొన్ని సందర్భాల్లో కేసులు పెట్టి కోర్టుకు ఈడ్చినా చాలా సందర్భాల్లో తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకొన్నారు. ఇటీవల టాలీవుడ్ ప్రముఖులను విచారించినా వాళ్లలో ఎవరి మీదా కేసులు పెట్టిన దాఖలాలు కనిపించలేదు.**

సినీ ప్రముఖులు 'మా' ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దలతో 'రాజీ' చేసుకోవడంతో మరెవరిపై దర్యాప్తు అధికారులు దృష్టి సారించడం లేదని కూడా స్పష్టం అవుతోంది.

హైదరాబాద్‌లో డ్రగ్స్ మాఫియాకు కళ్లెం వేశామని ప్రభుత్వం చెప్పుకొంటున్న సమయంలో మరోసారి రాజధానిలో డ్రగ్స్ కలకలం రేపడంతో ప్రజలు నివ్వెర పోయారు. ఇటీవలే నల్సార్ లా యూనివర్సిటీ, హైదరాబాద్ బిట్స్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల సమీపంలో మాదక ద్రవ్యాలు దొరకగా, తాజాగా మల్కాజ్‌గిరి, నేరేడ్‌మెట్ చౌరస్తా సమీపంలో మరోసారి డ్రగ్స్ దొరికాయి. అక్కడ మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నారన్న సమాచారం తెలియడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు చేశారు.

ఈ దాడిలో 56 గ్రాముల హెరాయిన్, 1కిలో 50 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.14 లక్షల వరకు ఉంటుందని, ఈ కేసులో మల్కాజ్‌గిరిలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని టాస్క్‌ఫోర్స్ పోలీసులు చెప్పారు. రాజస్థాన్‌కు చెందిన దశరథ్ గాయారీ, రమేశ్ గాయారీ అనే ఇద్దరు వ్యక్తులు హైదరాబాద్‌కు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లు తెలియడంతో నిఘా వేసి వీరిని పట్టుకున్నట్లు చెబుతున్నారు.


హైదరాబాద్‌లో చాలాకాలం క్రితం నుంచే సెలబ్రిటీల దగ్గర నుంచి నైజీరియన్ల వరకు పలువురి దగ్గర పెద్దమొత్తంలోనే డ్రగ్స్ పట్టుబడ్డాయి. కొన్ని సందర్భాల్లో కేసులు పెట్టి కోర్టుకు ఈడ్చినా చాలా సందర్భాల్లో తూతూ మంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకొన్నారు. ఇటీవల టాలీవుడ్ ప్రముఖులను విచారించినా వాళ్లలో ఎవరి మీదా కేసులు పెట్టిన దాఖలాలు కనిపించలేదు. పోలీసులు అరెస్టుచేసిన ప్రముఖ డ్రగ్స్ వ్యాపారిగా పేర్కొన్న కెల్విన్ మీద కూడా ఆరోపణలను రుజువు చేయలేకపోవడంతో అతడికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

ఇంజనీరింగ్ కాలేజీల నుంచి కొన్ని ప్రముఖ కార్పొరేట్ స్కూళ్ల వరకు విద్యాసంస్థల్లో కూడా డ్రగ్స్ వ్యవహారం నడుస్తోందని గగ్గోలు పుట్టింది. తమ దగ్గర చదివే కొంతమంది విద్యార్థినులు వాటర్ బాటిళ్లలో వోడ్కా తెచ్చుకుని తాగుతున్నారని, వాళ్లను పట్టుకుని అడిగినా ప్రయోజనం లేకపోయిందని ఆ మధ్య ఓ కార్పొరేట్ పాఠశాల ఉపాధ్యాయిని వాట్సప్‌లో పెద్ద సందేశం పెట్టి కలకలం రేపారు.

ఇంత జరుగుతున్నా పదే పదే డ్రగ్స్ అన్న మాట వినిపిస్తూనే ఉంది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వంలో పెద్దలు చెప్పుకోదగిన శ్రద్ధ చూపక పోవడం గమనిస్తే డ్రగ్స్ మాఫియాకు కీలక వ్యక్తుల అండదండలు ఉన్నట్లు భావించాల్సి వస్తోంది. రాజకీయ, పోలీస్, ఇతర అధికార వర్గాల అండదండలతోనే నగరంలో యథేచ్ఛగా డ్రగ్స్ దందా కొనసాగుతున్నట్లు స్పష్టమవుతోంది. ■



ఈ భూమ్మీద జన్మచేత ఎవరూ అధికులు కారు. బహిరింద్రియ నిగ్రహం కలవారే ఇతరులకన్నా అధికులు, ఉత్తములు. – శ్రీ జ్యోతిరావు ఫూలే




# ఇంటెన్సివ్ రివిజన్ అంటే ఓటర్ల తొలగింపా..?


డా॥ ఎస్.మల్లారెడ్డి
బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు




రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాల్లోని 36 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో గత జూలై నుంచి చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ కాస్తా ఓటర్లను తొలగించే కార్యక్రమంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 24.20 లక్షల ఓటర్లను తొలగించగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 21 లక్షల ఓటర్లను జాబితా నుండి తొలగించారు. కాగా హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో 7.88 లక్షలు, మేడ్చల్ జిల్లాలోని 5 నియోజకవర్గాల్లోనే 7.87 లక్షలు, రంగారెడ్డి జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లోనే 5.40 లక్షల ఓట్లు తొలగించారు. ఈ తొలగింపు ఒక్క కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోనే 3.23 లక్షలు ఉండటం ఆశ్చర్యంగా ఉంది. ఎల్.బి.నగర్‌లో 1.80 లక్షలు, మల్కాజ్‌గిరిలో 1.67 లక్షలు, ఉప్పల్‌లో 1.57 లక్షలు, మహేశ్వరంలో 1.56 లక్షలు, శేరిలింగంపల్లిలో 1.44 లక్షలు, కూకట్‌పల్లిలో 1.40 లక్షలు, జూబ్లీహిల్స్‌లో 81 వేలు, గోషామహల్‌లో 78 వేలు, కంటోన్మెంట్‌లో 71 వేలు, రాజేంద్రనగర్‌లో 60 వేలు, ఖైరతాబాద్‌లో 58 వేలు, అంబర్‌పేటలో 55 వేలు, సనత్‌నగర్‌లో 51 వేలు, ముషీరాబాద్‌లో 49 వేల చొప్పున తొలగించారు.



అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కొత్త ఓటర్లు, తొలగించిన వారి వివరాలిలా..

| నియోజకవర్గం | కొత్త ఓటర్లు | యథావిధిగా | చిరునామా మార్పు | తొలగించినవి | ప్రస్తుత ఓట్లు |
|---|---|---|---|---|---|
| మల్కాజిగిరి | 20,243 | 1,59,168 | 1,52,789 | 1,67,375 | 3,31,672 |
| కుత్బుల్లాపూర్ | 40,158 | 1,41,461 | 2,14,286 | 3,23,577 | 3,95,960 |
| కూకట్‌పల్లి | 25,184 | 1,75,993 | 99,584 | 1,39,678 | 3,00,652 |
| ఉప్పల్ | 28,377 | 2,03,885 | 1,36,076 | 1,56,992 | 3,68,124 |
| **మేడ్చల్ జిల్లా** | **1,13,962** | **6,80,507** | **6,02,735** | **7,87,622** | **13,96,408** |
| ఎల్‌బీనగర్ | 17,798 | 2,28,513 | 1,50,650 | 1,79,951 | 3,96,939 |
| మహేశ్వరం | 21,251 | 1,90,777 | 1,04,288 | 1,56,461 | 3,16,304 |
| రాజేంద్రనగర్ | 16,484 | 2,86,072 | 70,734 | 59,580 | 3,73,758 |
| శేరిలింగంపల్లి | 40,959 | 2,87,553 | 1,91,388 | 1,44,312 | 5,19,852 |
| **రంగారెడ్డి జిల్లా** | **96,492** | **9,92,915** | **5,17,060** | **5,40,304** | **16,06,853** |
| ముషీరాబాద్ | 4,709 | 1,58,571 | 73,496 | 49,023 | 2,36,742 |
| మలక్‌పేట | 7,363 | 4,986 | 2,40,294 | 35,695 | 2,52,290 |
| అంబర్‌పేట | 7,291 | 91,794 | 1,12,368 | 54,783 | 2,10,852 |
| ఖైరతాబాద్ | 9,291 | 1,74,012 | 39,682 | 57,764 | 2,23,603 |
| జూబ్లీహిల్స్ | 21,509 | 2,00,404 | 59,371 | 81,374 | 2,81,266 |
| సనత్‌నగర్ | 8,912 | 1,40,732 | 40,963 | 51,845 | 1,90,557 |
| నాంపల్లి | 8,588 | 2,27,329 | 19,903 | 47,507 | 2,55,820 |
| కార్వాన్ | 8,910 | 2,55,183 | 4,687 | 40,337 | 2,67,995 |
| గోషామహల్ | 8,683 | 1,43,989 | 60,329 | 78,940 | 2,12,989 |
| చార్మినార్ | 7,962 | 2,772 | 1,75,951 | 27,024 | 1,86,683 |
| చాంద్రాయణగుట్ట | 23,587 | 7,324 | 2,41,174 | 51,844 | 2,72,069 |
| యాకుత్‌పురా | 20,360 | 5,342 | 2,80,643 | 27,106 | 3,06,192 |
| బహదూర్‌పురా | 27,274 | 1,96,493 | 18,894 | 62,396 | 2,42,659 |
| సికింద్రాబాద్ | 9,018 | 1,54,539 | 40,327 | 51,301 | 2,03,792 |
| కంటోన్మెంట్ | 34,778 | 1,225 | 1,80,909 | 70,992 | 2,21,720 |
| **హైదరాబాద్ జిల్లా** | **2,08,235** | **17,64,695** | **15,88,991** | **7,87,931** | **35,65,229** |
| **జీహెచ్ఎంసీ మొత్తం** | **4,18,689** | **34,38,117** | **27,08,786** | **21,15,857** | **65,68,490** |



కానీ హైదరాబాద్ పాతనగరంలోని నియోజకవర్గాల్లో మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గిన ప్రభుత్వ యంత్రాంగం లక్షలాది ఓటర్లకు చిరునామాలు లేకపోయినా నామమాత్రంగా తీసివేశారు. యాకత్‌పురలో 2.80 లక్షల ఓటర్ల చిరునామాలు గల్లంతైతే తొలగించిన ఓట్లు 27వేలు మాత్రమే. అదేవిధంగా మలక్‌పేటలో 2.40 లక్షల ఓటర్ల చిరునామా గల్లంతైతే 36 వేల ఓట్లు, చాంద్రాయణగుట్టలో 2.41 లక్షల ఓటర్లకు 52 వేలు, చార్మినార్ 1.76 లక్షల ఓటర్లకు 27 వేల ఓట్లను మాత్రమే తొలగించారు. శివారు నియోజకవర్గాల్లో చిరునామా మార్చుకున్న ఓటర్లను వందశాతం తొలగించగా పాతనగరంలో 10 నుంచి 15 శాతం మాత్రమే తొలగించారు. ఇంత పెద్ద సంఖ్యలో చిరునామాలు మారిన తర్వాత మళ్లీ ఎక్కడ దొరికారో? వారిని తొలగించకపోవడంలో మతలబు ఏమిటో? జవాబు చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది.

ఈ సవరణలో ఒకే ఇంట్లో/ ఒకే కాలనీ/ ఒకే బస్తీ/ ఒకే అపార్ట్‌మెంట్‌లో ఉన్న ఓటర్లందరూ ఒకే పోలింగ్ బూత్‌లోకి వస్తారని, తద్వారా ఓటర్లకు పోలింగ్ బూత్ కేంద్రం వెత్తుక్కోవాల్సిన అవసరం ఉండదని భావించాం. కానీ సర్వే జరిగిన తీరు ఇందుకు భిన్నంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 36 నగర (కార్పొరేషన్ పరిధి) నియోజకవర్గాలలోని 1.06 కోట్ల ఓటర్లలో ప్రతి నలుగురిలో ఒకరిని తీసివేయగా; కేవలం ఆరు లక్షల ఓటర్లు మాత్రమే కొత్తగా నమోదయ్యారు.

తొలగించిన ఓటర్లను బోగస్ ఓటర్లుగా భావించడం పొరపాటు. ఎన్యూమరేటర్ వెళ్లినప్పుడు ఇంట్లో ఎవరూ లేనంత మాత్రాన ఓటర్ల జాబితా నుండి తొలగించడం రాజ్యాంగ విరుద్ధం. లక్షలాదిమంది ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, వ్యాపారులు, దినసరి కూలీల రాజ్యాంగబద్ధ ఓటుహక్కును తొలగించారు. ఓటు కోసం వారిని మళ్లీ దరఖాస్తు చేసుకోమని చెప్పడం అన్యాయం. ఉన్న ఓటును అర్థాంతరంగా తొలగించడం పౌరుల ప్రాథమిక హక్కు కాలరాయడమే. ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి ప్రచారం లేకుండా అర్థాంతరంగా లక్షల ఓట్లను తొలగించే హక్కు, అధికారం ఎవరికీ లేదు. ఓటర్లకు జరిగిన అన్యాయం ఆపాలన్నా, ఇందులో చోటు చేసుకున్న అవకతవకలు సరిచేయాలన్నా తొలగించిన ఓటర్లను కొనసాగిస్తూనే మరోసారి సమగ్ర రివిజన్ చేపట్టాల్సిన అవసరం ఉంది.■

## రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్



పని చేయించేవాడు కాదు.. కలిసి పనిచేసేవాడే నాయకుడు అని నిరూపించారు.. బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి. డిసెంబర్ 15న ఖమ్మం పర్యటన కోసం కిషన్ రెడ్డి రైల్లో వెళ్లారు. ఖమ్మం చేరుకున్న ఆయనకు రైల్వే స్టేషన్‌లో అభిమానులు, బిజెపి కార్యకర్తలతో పాటు ప్లాట్‌ఫాంపై అపరిశుభ్రత స్వాగతం పలికింది. స్టేషన్‌లో చెత్తాచెదారం పేరుకుపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కిషన్ రెడ్డి స్వయంగా చీపురు అందుకున్నాడు. అక్కడున్న చెత్తను ఊడ్చి చెత్త కుండీలో వేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టు సిబ్బందిని మందలించారు. రైల్వేస్టేషన్‌తో పాటు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. మరోసారి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. ■

## భారత నావికాదళంలో ఐఎన్ఎస్ కల్వరి

భారత జలాంతర్గామి 'ఐఎన్ఎస్ కల్వరి'ని డిసెంబర్ 14న ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారత నావికాదళంలో ప్రవేశపెట్టారు. ముంబయిలో జరిగిన కార్యక్రమంలో ఈ సబ్‌మెరైన్‌ను నావికాదళంలోకి చేర్చారు. రక్షణమంత్రి నిర్మలా సీతారామన్, నావికాదళ అధినేత అడ్మిరల్ సునిల్ లంబా సహా ఇతర రక్షణశాఖ సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'మేక్ ఇన్ ఇండియా'కు అద్భుతమైన ఉదాహరణ ఈ ఐఎన్ఎస్ కల్వరి అని అభివర్ణించారు. దీని వల్ల నావికాదళం మరింత పటిష్టమవుతుందన్నారు.

'సాగర్ (సముద్రం) అంటే అన్ని ప్రాంతాల భద్రత, పురోగతి (SAGAR-సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ రీజియన్) అని నేను భావిస్తాను. ఉగ్రవాదాన్ని రూపుమాపడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది. అది సముద్ర మార్గంలోనైనా, పైరసీ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా అయినా.. ఉగ్రవాదాన్ని అడ్డుకునేందుకు అహర్నిశలు పాటుపడుతోంది. ఐఎన్ఎస్ కల్వరీతో నేవీ శక్తిని మరింత బలోపేతంచేస్తుంది. కల్వరి కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు. అంతేగాక.. కల్వరికి సహకారం అందించిన ఫ్రాన్స్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భారత్-ఫ్రాన్స్ మధ్య వ్యూహాత్మక బంధం వేగంగా బలపడుతోంది అని చెప్పేందుకు ఇదే ఉదాహరణ' అని మోదీ అన్నారు. ■

## ఎంఎంటీఎస్‌పై నిర్లక్ష్యం తగదు



హైదరాబాద్ ప్రజా రవాణా అవసరాలు తీర్చడంలో ఎంఎంటీఎస్‌దీ ముఖ్యపాత్ర. ప్రజలకు విశేషంగా ఉపయోగపడే ఎంఎంటీఎస్ సేవలను విస్తరించాలని నిర్ణయించిన మోదీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చి పనులను వేగంగా చేపడుతోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఈ ప్రాజెక్టు పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోవడంతో పనులు నిలిచిపోయాయి. ఇప్పటివరకు రైల్వే శాఖ తమ వాటా కంటే ఎక్కువగా రూ.400 కోట్లకు పైగా ఖర్చు చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం రూ.270 కోట్లు ఇవ్వాల్సి ఉండగా.. రూ.60 కోట్లే విడుదల చేసింది.

మౌలాలి-ఘట్‌కేసర్ మార్గంలో 90 శాతం పనులు పూర్తవగా తెల్లాపూర్-రామచంద్రాపురం మార్గంలో స్వల్పంగా పనులు మిగిలిఉన్నాయి. ఆ కొద్ది పనులు పూర్తిచేస్తే ఈ మార్గాల్లో ఎంఎంటీఎస్ రైళ్లు ప్రారంభించే అవకాశం ఉంది. కాగా దీని కోసం బోగీలను కొనుగోలుచేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ ప్రక్రియపై అధికారులు దృష్టి పెట్టలేదు. రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు రాకపోవడంతోనే బోగీలు కొనుగోలు చేయలేదని తెలుస్తుంది. ఎంఎంటీఎస్ రెండోదశలో పై రెండు మార్గాలతోపాటు బొల్లారం-మేడ్చల్, సనత్‌నగర్-మౌలాలి మార్గాల్లో పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఫలక్‌నుమా-ఉందానగర్-విమానాశ్రయ మార్గాన్ని అలైన్‌మెంట్ ఖరారుకాని కారణంగా ఇంకా చేపట్టలేదు. రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు వస్తేనే ఎంఎంటీఎస్ రెండోదశ పనులు ముందుకెళ్లే పరిస్థితి కనిపిస్తుంది. ఎంఎంటీఎస్ రెండోదశ పనులపై నిర్లక్ష్యం వీడి పనులు వేగంగా అయ్యేలా టీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటే ప్రజలు ఉపయోగపడుతుంది. ■

## మీ రచనలకు మా ఆహ్వానం

మిత్రులారా! బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలను సమాజవ్యాప్తం చేయడానికి రాష్ట్ర జన చైతన్య కళామండలి ఆహ్వానం పలుకుతోంది. ఈ కింది విషయాలపై మీ రచనలు, కవితలు, పాటలు, బతుకమ్మ పాటలు, ఒగ్గు కథలు, బుర్ర కథలు, ఏదైన మీకు తోచిన కళారూపాలలో రాసి పంపించగలరు.

1. బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలు, విజయాలు
2. కేంద్ర ప్రభుత్వ పథకాలు
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యక్తిత్వం, కార్యాచరణ
4. బిజెపిపై ప్రజల విశ్వాసం, ప్రజలకు ఆహ్వానం, ఉద్బోధ
5. విశ్వవ్యాప్తంగా పెరిగిన భారత ప్రతిష్ఠ

**మీ రచనలు పంపించాల్సిన చిరునామా:**

రాష్ట్ర జన చైతన్య కళా మండలి, డా॥ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భవన్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ ఎదురుగా, నాంపల్లి, హైదరాబాద్, 500001.

**ఈ-మెయిల్:** muddammohanreddy@yahoo.co.in
muddammohanreddy1956@gmail.com

**మంచి రచనలకు బహుమతులు ఇవ్వబడును.**

**మద్దం మోహన్ రెడ్డి**
రాష్ట్ర జన చైతన్య కళా మండలి కన్వీనర్



నిరుత్సాహపడితే దైవం కూడా వ్యతిరేకిస్తుంది. - ఆచార్య చాణక్యుడు

# ముమ్మారు తలాక్‌కు మంగళం

• కర్రావు



ఓటు మూటలపై మాత్రమే దృష్టిపెట్టే కుహనా సెక్యులర్ రాజకీయాల చీకటి యుగానికి వీడ్కోలు చెబుతూ, జాతిహితానికే పెద్దపీట వేసే బిజెపి ప్రభుత్వం మరో సాహసోపేత నిర్ణయంతో ముందడుగు వేసింది. ముస్లిం మహిళల సాధికారికతలో మరో దృఢమైన నిర్ణయాన్ని తీసుకుంటూ ఒకేసారి మూడు తలాక్‌లు చెప్పి పెళ్లిని పెటాకులు చేసే మగ దురహంకారాన్ని నేరంగా ప్రకటిస్తూ చరిత్రాత్మకమైన ముస్లిం మహిళల వివాహ హక్కులను పరిరక్షించే బిల్లుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విధంగా ఒకేసారి మూడు తలాక్‌లు చెప్పే వారికి మూడేళ్ల జైలు శిక్ష విధించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. అంతే కాదు తలాక్‌కు సంబంధించిన కేసుల్లో కాజీల వద్దకో, మత బేహారుల వద్దకో కాక నేరుగా పోలీసుల సాయాన్ని కోరేందుకు కూడా ఈ బిల్లు వీలు కల్పిస్తుంది.

ముమ్మారు తలాక్ బాధిత ముస్లిం మహిళలకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుంది. ముస్లిం మహిళలు తలాక్ పొందిన పక్షంలో పిల్లల పాలన హక్కులను పొందేందుకు ఈ చట్టం వీలు కల్పిస్తుంది. ఇస్లాం ప్రకారం మూడు పద్ధతుల్లో విడాకులు తీసుకోవచ్చు. వీటిలో మొదటి రెండు విధానాలు మహిళకు రక్షణ కల్పిస్తాయి. కానీ మూడో విధానం తలాకె బిద్దత్‌తోటే సమస్యలు వస్తున్నాయి. దీనిలో మూడు సార్లు తలాక్ అని వెంట వెంటనే చెబితే వ్యక్తి భార్య నుంచి విడాకులు తీసుకోవచ్చు. ఒకవేళ మళ్లీ అదే మహిళను పెళ్లాడాలంటే ఆమె ఇంకొక వ్యక్తికి భార్యగా కొంతకాలం గడపాలి. ఫోన్ల ద్వారా, ఈ మెయిల్ ద్వారా, వాట్సప్ ద్వారా తలాక్‌లు చెప్పేసి, మహిళలను వదిలించుకోవడం చాలా మామూలైపోయింది. ముస్లిం మహిళలు దిక్కులేనిస్థితిలో ఏ దారీ తెన్నూ కానరాని స్థితిలో ఉండిపోతున్నారు. ఈ పరిస్థితులను స్వార్థపరులైన కొందరు కాజీలు, ముల్లాలు ఉపయోగించుకుని, పక్షపాత పూరితమైన పరిష్కారాలు చెబుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికే ఈ తలాకె బిద్దత్ లేదా ముమ్మారు తలాక్‌ల విధానాన్ని ప్రపంచంలోని అన్ని ముస్లిం దేశాలూ రద్దు చేశాయి. దీనిలో బంగ్లాదేశ్, పాకిస్థాన్, పలు అరబ్బు దేశాలు కూడా ఉన్నాయి. కానీ భారతదేశంలో ఓటుబ్యాంకు రాజకీయాల వల్ల కుహనా సెక్యులర్ రాజకీయ శక్తులు మహిళలకు తీరని అన్యాయం చేసే ఈ తలాకె బిద్దత్ లేదా ముమ్మారు తలాక్ విధానాన్ని కొనసాగిస్తూ వచ్చాయి. సాహసోపేత నిర్ణయాలకు మారుపేరుగా నిలిచిన బిజెపి ప్రభుత్వం ఈ మూడు తలాక్‌ల విధానానికి మంగళం పాడేందుకు నిర్ణయించింది. ఈ బిల్లు పార్లమెంటు ఆమోదం పొంది చట్టంగా మారితే జమ్మూకశ్మీర్ మినహా దేశమంతటికీ వర్తిస్తుంది.

**భారతదేశంలో ఓటుబ్యాంకు రాజకీయాల వల్ల కుహనా సెక్యులర్ రాజకీయ శక్తులు మహిళలకు తీరని అన్యాయం చేసే ఈ తలాకె బిద్దత్ లేదా ముమ్మారు తలాక్ విధానాన్ని కొనసాగిస్తూ వచ్చాయి. సాహసోపేత నిర్ణయాలకు మారుపేరుగా నిలిచిన బిజెపి ప్రభుత్వం ఈ మూడు తలాక్‌ల విధానానికి మంగళం పాడేందుకు నిర్ణయించింది. ఈ బిల్లు పార్లమెంటు ఆమోదం పొంది చట్టంగా మారితే జమ్మూకశ్మీర్ మినహా దేశమంతటికీ వర్తిస్తుంది.**

2017 ఆగస్టు 22న సుప్రీం కోర్టు మూడు తలాక్‌ల విధానాన్ని కొట్టేసింది. సుప్రీం కోర్టులోని అయిదు న్యాయమూర్తుల ధర్మాసనం లోని ముగ్గురు సభ్యులు దీనిని ఇస్లాం వ్యతిరేకంగా పరిగణిస్తూ కొట్టేశారు. ఆ తరువాత నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడు తలాక్‌ల విధానానికి చరమగీతం పాడేందుకు ఈ బిల్లును రూపొందించింది.

బిజెపి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి ముస్లిం మహిళల నుంచి గట్టి మద్దతు లభించింది. ముస్లిం మహిళల హక్కుల కోసం పోరాడుతున్న భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ దీనిని స్వాగతించింది. బీఎంఎంఏ అధ్యక్షురాలు జాకియా సోమన్ దీనిని గట్టిగా సమర్థించారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు సైతం దీనిని గట్టిగా వ్యతిరేకించలేకపోయింది. మజ్లిస్ నేత అసదుద్దీన్ ఒవైసీ సైతం దీనిని వ్యతిరేకించలేదు. అయితే మూడేళ్ల శిక్ష మరీ ఎక్కువ అని సన్నాయి నొక్కులు నొక్కాడు. తమాషా ఏమిటంటే మహిళాభ్యుదం, ప్రగతివాదంపై భారీ నినాదాలను ఇచ్చే కమ్యూనిస్టులు ఒక్కరూ దీనిపై మాట్లాడలేదు. కాంగ్రెస్ మేము బిల్లును చదవలేదు కాబట్టి మాట్లాడబోమని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసింది. అయితే ఇప్పటికే దాదాపు అన్ని రాష్ట్రాలూ ఈ బిల్లును ముందుకు తేవడాన్ని సమర్థించాయి. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. బిజెపి మొదటి నుంచీ ఈ విషయంలో బాధిత ముస్లిం మహిళల హక్కుల కోసం పోరాడుతూనే ఉందన్న విషయాన్ని మరిచిపోరాదు.

మగ దురహంకారం, మత దురహంకారం పెచ్చరిల్లిన పరిస్థితుల్లో మూడు తలాక్‌ల విషయంలో ఈ విప్లవాత్మక నిర్ణయంపై ముందడుగు అంత తేలికేం కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. సుప్రీం కోర్టు తీర్పు తరువాత కూడా 67 తలాకె బిద్దత్ తరహా విడాకులు జరిగాయి. అంటే పోరాటం అంత సులువైందేమీ కాదు. దీని కోసం జనాభిప్రాయాన్ని కూడగట్టడం, ముస్లిం మహిళల నుంచి, బాధిత కుటుంబాల సమర్థనను పొందడం, ముస్లిం సమాజంలోని మేధావి వర్గం చేయూతను సాధించడం చాలా అవసరం. ఈ విప్లవాత్మక బిల్లును చట్టంగా మార్చి, దానికి దృఢ వైఖరితో అమలు చేయడం ద్వారా మాత్రమే ముస్లిం మహిళలకు నిజమైన న్యాయం జరుగుతుంది. ■

సంస్థాగతం

# చింతన్ బైఠక్‌లో వ్యూహరచన

తెలంగాణలో పార్టీ దిశదశను నిర్ణయించేలా ప్రత్యేక వ్యూహం రచించి కార్యక్రమాలను రూపొందించేందుకు డిసెంబర్ 19 నుంచి 21 వరకు మూడు రోజుల పాటు బిజెపి తెలంగాణ చింతన్ బైఠక్ నిర్వహించింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ నేతృత్వంలో రెండు విడతలుగా జరిగిన చింతన్ బైఠక్ కీలక సమావేశాల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు, జాతీయ సహ సంఘటనా ప్రధాన కార్యదర్శి సౌధాన్ సింగ్, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ, బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ కృష్ణదాస్, బిజెపి శాసనసభ పక్షనేత జి.కిషన్ రెడ్డి, బిజెపి శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలంలో ఈ సమావేశాలు జరిగాయి. డిసెంబర్ 19 నుంచి 20 వరకు జరిగిన తొలి సమావేశంలో రాష్ట్ర పదాధికారులతో పాటు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఇంచార్జ్‌లు పాల్గొన్నారు. డిసెంబర్ 20 నుంచి 21 వరకు జరిగిన మలి




సమావేశంలో రాష్ట్ర పదాధికారులు పాల్గొన్నారు.

గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలు ముగియడంతో బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఇక తెలంగాణపై దృష్టి సారించిన నేపథ్యంలో పార్టీ విస్తృతంగా సమాలోచనలు జరిపింది. అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా పార్టీ అవకాశాలు, తాజా పరిస్థితులపై చర్చించారు. 2019లో రాష్ట్రంలోనూ బిజెపి అధికారంలోకి వచ్చేలా వ్యూహాలు రచించారు. రాష్ట్రంలో చోటు చేసుకున్న సమకాలీన రాజకీయ అంశాలు చర్చకు వచ్చాయి. పార్టీ సంస్థాగత నిర్మాణంపైనా చర్చించారు. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శనం, జాతీయ అధ్యక్షుడు అమిత్ షా నేతృత్వంలో రాష్ట్రంలోనూ బిజెపి అధికారంలోకి వచ్చేందుకు ఈ సమావేశాలు దోహదం చేస్తాయని పార్టీ ముఖ్య నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

–జనసందేశ్ ప్రతినిధి



డిసెంబర్ 25న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జన్మదినం సుపరిపాలన దివస్ మహోత్సవ్ పురస్కరించుకొని హైదరాబాద్ ముషీరాబాద్‌లో స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్, బిజెవైఎం హైదరాబాద్ అధ్యక్షుడు ఏ.వినయ్ తదితర నాయకులు



బిజెపి రాష్ట్ర స్పోర్ట్స్ సెల్ జాయింట్ కన్వీనర్ హరీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా నర్వ మండలంలో క్రీడాపోటీల నిర్వహణ, విజేతలకు బహుమతులు ప్రధానం



డిసెంబర్ 6న డా॥ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఆ మహనీయుడికి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు



డిసెంబర్ 13న బిజెపి శాసనమండలి పక్షనేత ఎన్.రాంచందర్ రావు సమక్షంలో బిజెపిలో చేరిన హైదరాబాద్ బహదూర్‌పుర నియోజకవర్గానికి చెందిన మైనార్టీలు


కిరీటాన్ని ధరించే శిరస్సు సుఖానికి దూరమవుతుంది. – షేక్స్పియర్

Declaration No. K1852/SB/81/2005

R.N.I. No.52751/91, Postal Regd. No.H-HD-GPO/018/2015-2017
Date of Publication : 19-12-2017
Date of Posting : 23-12-2017





Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU** on behalf of Bharateeya Janata Party and Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan, opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.